జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 25 ఫిబ్రవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 352 | పేజీలు: 12 | వెల: రూ.5
RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృడ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

భోపాల్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని

మిగతా1 2లో..

## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

### తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును

మిగతా 2లో..

## 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

### ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి

- 'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక
- పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా



నాగర్ కర్నూలు,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం (%ూాదీజ ూబఅఅవశ్రీ%) లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో %ూాదీజ% టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి

- కేసీఆర్ అప్పులకుప్ప చేసివెళ్లారు
- కేసీఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు




కరీంనగర్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది.

మిగతా 2లో..

## మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం
- బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్‌ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను

మిగతా 2లో..

# షెడ్యూల్ వచ్చేసింది

- ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు
- మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- మార్చి 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు




హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ లు బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

మిగతా 2లో..

## ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ సెలవు

### ఎన్నికల వేళ రిటర్నింగ్ అధికారి కీలక ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో.. ఈ నెల 27న .. మెదక్ -నిజామాబాద్ - కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగుల కోసం రిటర్నింగ్ అధికారి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఓటు హక్కు

మిగతా 2లో..

## పీఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది

మిగతా 2లో..

## రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు

### న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం

### బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు




హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు.

మిగతా 12లో..

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం



హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది.

మిగతా 12లో..

## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి
- ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తివివక్ష
- 14నెలల మీపాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
- ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు
- సిఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ



హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు

మిగతా 12లో..

# సంపాదకీయం

## యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్దానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్దం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్తిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్దాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్÷–స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్దాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్దంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది.1979 డిసెంబర్‌లో అఫ్ఘాని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్నవైన, సైనికం గా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

## ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ సెలవు

మొదటిపేజీ తరువాయి..

వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని ఆదేశాలలో వెల్లడించారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు స్వైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి ఇవ్వాలని, ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పనిచేస్తున్న వారికి వెసులుబాటు ఇవ్వాలని కూడా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పమేలా సత్పతి కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా.. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు చేయాలని ఆదేశించారు. డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.అయితే.. ముఖ్యంగా.. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ.. తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకొవాలని కలెక్టర్ పమేలా సత్పతి కీలక ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

# 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం



మొదటిపేజీ తరువాయి..

ర్యాట్ హెూల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హెూల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హెూల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హెూల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు.
శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. %ూాదీజ% భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న %ూాదీజ% టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్థచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది. బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిని తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం %ూాదీజ% ఇన్‌లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్‌ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్‌ను ఇలా టన్నెల్‌కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి. కాగా.. శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ టన్నెల్ తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. ఈ కెనాల్ పూర్తయితే నల్గొండ జిల్లాకు సాగు నీరు అందించవచ్చు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను కెనాల్ ద్వారా మళ్లించి నల్గొండకు తాగునీరు అందించడం ద్వారా ఆ జిల్లాలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలనేది ఆలోచన. ఈ ప్రాజెక్టు ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి. 2004లో 1925 కోట్ల అంచనాతో శ్రీకారం చుట్టగా 2007లో పనులు ప్రారంభమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లలో పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 4.15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. 516 గ్రామాలకు సురక్షిత మంచి నీరు లభిస్తుంది. వాస్తవానికి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కీలకమైంది 43.93 కిలోమీటర్ల సుదీర్ఘమైన టన్నెల్ మార్గం. ఇదే అత్యంత ముఖ్యమైంది. టన్నెల్ బోరింగ్ మిషన్ నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. 2 చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉన్నాయి. ఇప్పటి వరకూ శ్రీశైలం జలాశయం ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్లు పనులు పూర్తి కాగా అటు నుంచి అంటే మన్నెవారి పల్లె నుంచి 20.43 కిలోమీటర్లు పూర్తయింది. మధ్యలో 9.55 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉంటుంది. మధ్యలో మిషన్ సాంకేతిక సమస్యలతో కొద్దికాలం ఆగిపోయింది. 2019లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇన్‌లెట్ టన్నెల్‌లో పెద్దఎత్తున నీళ్లు రావడంతో మరోసారి ఆగిపోయాయి. భౌగోళిక కారణలు, మెషిన్ చెడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. తాజాగా ఈ పనులు మరోసారి ప్రారంభమయ్యాయి. చెడిపోయిన మిషన్ బేరింగులను అమెరికా నుంచి కొనుగోలు చేసి ప్రత్యేక నౌక ద్వారా ఇండియాకు రప్పించారు. చెన్నై పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా %ూాదీజ% ప్రాంతానికి చేర్చాల్సి ఉంది. ఈ క్రమంలో రెండు వైపులా తవ్వకాలు పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా పైకప్పు కూలిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం అంచనా వ్యయం 4,637 కోట్లు కాగా ఇప్పటి వరకూ 2,689 కోట్ల పనులు పూర్తయ్యాయి. 2026 నాటికి పూర్తవుతుందని అంచనా ఉంది. భౌగోళిక, సాంకేతిక కారణాలతో ఈ ప్రాజెక్టు నిరంతరం ఆలస్యం అవుతూనే ఉంది.

# షెడ్యూల్ వచ్చేసింది

మొదటిపేజీ తరువాయి..

మీర్జా సహన్ ఎమ్ఐఎమ్ నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్నుగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సీటును బీజేపీకి కేటాయించే అవకాశం ఉంటే.. మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయించే అవకాశం ఉంది.

# మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..



విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరజాత్‌లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హెూదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం..
వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఊగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు.
అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు.
కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు.
బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.



## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

మొదటిపేజీ తరువాయి..

రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్‌రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని కేసీఆర్, హరీశ్ రావు తరఫు న్యాయవాది కోరారు. ఈ మేరకు హైకోర్టు తీర్పును చదివి వినిపించారు. రాజలింగమూర్తి ఫిర్యాదును భూపాలపల్లి లోయర్ కోర్టు కొట్టివేయగా ఫిర్యాదుదారు జిల్లా కోర్టును ఆశ్రయించారని ఈ పిటిషన్‌పై తీర్పును పునపరిశీలించాలని జిల్లా కోర్టు కింది కోర్టును ఆదేశించి ఉండాల్సిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం


మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15–20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల

మొదటిపేజీ తరువాయి..

రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది.




## జోరుగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సోమవారం రోజున జోరుగా కొనసాగించారు. నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనతో పాటు గ్రంథాలయాల పునరుద్ధరణ, విశ్వవిద్యాలయాల అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి తొలి ప్రాధాన్యతగా ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు బిట్లింగ్ రజనీకాంత్ ,అస్గర్, సిరాజుద్దీన్, బిర్కుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల ఆర్థిక సహాయం

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. వడ్యాల్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి బ్యాచ్ మిత్ర బృందం సోమవారం రోజున 40వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. రానున్న రోజుల్లో కుటుంబ సభ్యులకు మరింత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సాగర్, అశోక్, సురేందర్, సతీష్, గణేష్, రాజేందర్, అశోక్ తదితరులు ఉన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన శివాలయం




**వాంకిడి, పీబ్రవరి 24 ప్రజా జ్యోతి :** వాంకిడి మండల కేంద్రంలోని చీక్లి నది తీరాన కాకతీయుల కాలంలో నిర్మించిన శివ కేశవ ఆలయం శివరాత్రి పర్వదినానికి ముస్తాబయింది. ఆలయాన్ని కాకతీయుల తమ విజయానికి సూచికగా, నిర్మించిన ఆలయంలో శివ కేశవుల తో పాటు , రేణుక మాత, గణపతి, ఆంజనేయులు, నవగ్రహాల విగ్రహాలు నిర్మించబడ్డాయి, శివ కేశవులు ఒకే చోట కొలువు దీరడం ఆలయానికే ప్రత్యేక ఆకర్షణ, ఆలయ నిర్మాణం పరిశీలిస్తే కాకతీయుల నాటి శిల్పకళ వైభవం ఉట్టిపడుతుంది, ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చీకిలి నది తీరాన రథోత్సవం, జాతర నిర్వహిస్తారు,.......

**ఆలయ చరిత్ర..** దేవగిరి యాదవ రాజు మహాదేవుడు కాకతీయ కాలం నుండి కాకతీయ రాజైన గణపతి దేవుడి కాలం నుండి ఓరుగల్లు సామ్రాజ్యాన్ని జయించడానికి దండయాత్ర చేసేవారు, మహాదేవుడి సైన్యంపై పక్షం రోజులు భీకర పోరాటం చేశారు, ఈ పోరాటానికి మద్దతుగా రాణి రుద్రమదేవి మద్దతు పలకడంతో, మహాదేవుని యుద్ధంలో మట్టికరించారు, యుద్ధంలో పాల్గొన్న సైన్యాన్ని మహారాష్ట్ర, చతిస్గడ్, నుండి, వాంకిడి ప్రాంతానికి తరిమి కొట్టారు, తమ విజయానికి సూచికగా ప్రస్తుతం చిక్లీ నది తీరాన నిర్మించిన ఆలయమే మాత సమేత శివ కేశవ ఆలయం, నేటికీ భక్తుల ఇలవేల్పుగా నిలుస్తూ, కొంగు బంగారమే వెలుస్తుంది.,.....



శివరాత్రి పర్వదినాన, జాగరణ, రథోత్సవం, బిల్వాష్టక పత్రాల సమర్పణ...... మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో భక్తులు జాగరణ, రథోత్సవం, బిల్లువాష్టక పత్రాల కార్యక్రమంలో పాల్గొని పునీతలవుతారు, ఈ కార్యక్రమంలో మండలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాలైన ఆసిఫాబాద్, కేరమేరి, తోపాటు మహారాష్ట్రలోని వివిధ గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి రథోత్సవ కార్యక్రమం రంగ రంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు, తదనంతరం భజన, బిల్వాష్టక పత్రాల సమర్పణ నిర్వహిస్తారు.

**జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి...**

**ఆలయ కమిటీ చైర్మన్. గాదె ప్రవీణ్ కుమార్.....** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వాంకిడిచిక్లీ నది తీరాన, వెలుస్తున్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్ కుమార్ తెలిపారు, శివరాత్రి రోజున రథోత్సవం, జాగరణ, బిల్వాష్టక పత్రాల సమర్పణ, తదితర కార్యక్రమాల నిర్వహిస్తున్నామని, ఆయన తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలి

• ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా అన్నారు.తాంసి మండలం ఏఎచ్ ఎస్ బాలుర పాఠశా లను ఐటిడిఎ ప్రాజెక్టు అధికా రి ణి ఖుష్బూ గుప్తా ఆకస్మికం గా తనిఖీ చేశారు. సోమవారం తాంసి మండలం ఏ ఎచ్ ఎస్ బాలురు పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీ చేసి, విద్యార్థుల హాజరు శాతాన్ని , మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనంను పరిశీలించి నాణ్యత ప్రమాణా లు పాటించి భోజనం తయా రు చేయాలనీ అన్నారు. అనం తరం విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లా కు మంచి పేరు తేవాలని, అం దుకు బాగా చదువుకోవాలని, ప్ర త్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నా రు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు. సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈనెల 27వ తేదీ జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మెదక్–కరీంనగర్ –నిజామాబాద్ – అదిలాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడ్డ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూటుకూరినరేందర్ రెడ్డికి సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాలలో కలిపి గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఏడుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు గెలిచినప్పటికీ కనీసం నయా పైసా పని కూడా చేయలేదని ఆరోపించారు. ఆదిలాబాద్ సిసిఐ ఫ్యాక్టరీ గాని, నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కనీసం ఒక రూపాయి కూడా కేటాయించలేదని, నిజామాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ గాని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గాని, కరీంనగర్ కాజీపేట రైల్వే లైన్ కానీ, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఒక్క నవోదయ స్కూల్ గాని, సైనిక్ స్కూల్ గాని తేలేదని ఆరోపించారు. బొగ్గు బ్లాక్లను వేలం వేశారని దుయ్యబట్టారు. ప్రజలకు ఏ ఒక్క మంచి పని కూడా చేయకుండా బిజెపికి పట్టభద్రులకు ఓటు హక్కు అడిగే అరత లేదని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలన్న మోడీ ప్రభుత్వం గత 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందన్నారు. కుమురం భీం జిల్లాలో సిర్పూర్ నియోజకవర్గం గెలిచిన బిజెపి అభ్యర్థి 100 రోజుల్లో 100 కోట్లు తీసుకొస్తానని ప్రగల్భాలు పలికికి ఒక్క రూపాయి అభివృద్ధి పని కూడా చేయలేదని ఆరోపించారు. పైపెచ్చు ఉత్తర తెలంగాణ జిల్లాలలో మత ఘర్షణలకు, కులకర్షణలకు బిజెపి ఆజ్యం పోస్తుందని అటువంటి అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్న లౌకిక విలువలను కాపాడాలన్న లౌకికశక్తి అయినటువంటి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లాలోని పట్టభద్రులను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, గేడం టికానంద్, కొరెంగా మాల శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ డిపో కార్యాలయంలో పవర్ పవర్ శిక్షణ తరగతులు





**మావల ఫిబ్రవరి 24,(ప్రజ్యజ్యోతి :** తెలంగాణా టి.జి.స్,ఆర్.టి.సి, వి.సి ఎం.డి సజ్జనర్ ఆదేశాల మేరకు పవర్ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రిజినల్ మేనేజర్ సొలొమాన్ తెలిపారు. (POWER - Peak performance through Ownership with Empathy and Resolve) ట్రైనింగ్ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పలు డిపోలలో ఈ శిక్షణ తరగతులను ప్రారంబించారు, అనంతరం ఆదిలాబాద్ మరియు ఉట్నూరు డిపో ఉద్యోగులకు,పవర్ ట్రైనింగ్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యొక్క పాత్ర చాలా కీలక మైనదని ప్రమాదాలు జరుగకుండా ఈ శిక్షణ కార్యక్రమాలు డ్రైవర్స్ కి చాలా దోహద పడుతాయాన్ని డిపో మేనేజర్ కల్పనా తెలిపారు,శిక్షణ తరగతులతో పాటు,ఆర్టీ టి.సి యాజమాన్యంలో కొంత నూతన ఉత్సహాన్ని నింపడానికి ఆటలాపోటీలా వంటి చిన్న పాటి క్రీడాకార్యక్రమాలను ఆడి%ళి%చారు, క్రీడాల్లో గెలిచినా వారికి డిపో మేనేజర్ కల్పనా బహుమతులను అందజేశారు ఈ ట్రైనింగ్ వలన ఉద్యోగుల యొక్క నైపుణ్యత అనేది తార స్థాయికి చేరుతుందని భద్రతతో కూడిన ప్రయాణనన్ని ప్రయాణికులకు అందించవచ్చని డి. ఏం కల్పనా తెలిపారు ,ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్,ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పనా,గ్యారేజ్ ఇంచార్జ్ ఏం.ఎఫ్ శ్రీకర్,ఎస్.డి.ఐ యోసుఫ్, సేఫ్టీ వార్డెన్ విష్ణు,శ్రీ రామ్ మరియు ఆదిలాబాద్ డిపో ఉట్నూర్ డిపో ఆర్.టీ.సీ డ్రైవర్స్ మరియు పి. హెచ్.బి డ్రైవర్స్ పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు హాజరయ్యారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అడుగుజాడల్లో నడవాలి

◆ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ◆ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి) :** సేవలాల్ జీవితచరిత్ర ప్రతి ఒక్కరికి అచరణీయమని, ఆ యన అడుగుజాడల్లో ప్రతీ ఒ క్కరూ నడుచు కోవాలనిజిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని అధికారికంగా నిర్వ హించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్త తో కలిసి ముఖ్య అథితిగా హాజరై బోగ్ బండార్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, బంజారానృత్యం చేశారు. సాంప్రదాయ దుస్తులలో మహిళలు, యువతులతో కలిసి ఐటీడీఏ పీఓ సాంప్రదా య దుస్తులు ధరించి నృత్యా లు చేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో బంజార సేవ సంఘం జాతీ య అధ్యక్షుడు అమర్ సింగ్ తిలావత్, ఉత్సవ కమిటి అ ధ్యక్షుడు రాథోడ్ భీంరావ్, గజా నంద్, పవన్నాయక్, జాదవ్ బలిరాం, అడె మానాజీ, శివ లాల్ నాయక్, సురేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ సమాజం లో ప్రతి మనిషి సమానమని ఏండ్ల క్రితమే సంత్ సేవాలాల్ తెలిపారన్నారు. సేవా గుణం తో అందరిని అక్కున చేర్చుకు న్న మహానీయుడని కొనియాడారు. ఆయన జీవితచరిత్రను నేటితరం వారు తెలుసుకుంటు కమ్యూనిటికి సంబంధం లే కుండా సేవ చేస్తే సమాజంలో ఉన్న కష్టాలు తొలుగుతాయ న్నారు. ఆయన చూపిన మా ర్గం ద్వారా రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్ ఉన్నాయని, స్వాతం త్ర్యం కూడా అహింస మార్గం ద్వారానే సిద్ధించిందన్నారు. సేవాలాల్ సూక్తులను అన్ని వ ర్గాల వారు అచరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఐటిడిఎ పిఓ కుష్బూ గుప్తా మాట్లాడుతూ 286 వ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయా లను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితం లో భారత పౌరు లుగా ఉన్నత స్థాయికి ఎదగా లని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ యావత్ జాతికి కూడా ఆయ న మార్గదర్శకమని అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని జీవితంలో మంచి గా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదిగి నలుగురికీ ఆదర్శప్రా యంగా నిలవాలని, చెడు వ్య సనాలకు దూరంగా ఉండాలని అన్నారు.





## శారీరక మానసిక ప్రశాంతతకు క్రీడలు అవసరం

### మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి) :** క్రీడలతో మానసిక, శారీరక ద్రు డత్వం పెరుగుతుందని,అవ కాశాలను అందిపుచ్చుకుంటూ క్రీడాకారులు ఉన్నతలక్ష్యాలను సాధించాలని మాజీమంత్రి, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులుజోగు రామన్న అన్నారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని జైనథ్ మండలం దీపా యి గూడ గ్రామంలో నిర్వహిం చిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీ ణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో జో గు ఆశన్న, భోజమ్మల స్మారకా ర్థం వాలీబాల్ పోటీలను ఏర్పా టు చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హాజరై క్రీడాకారులను పరిచయం చే సుకున్నారు. అంతకుముందు అతిథులకు గ్రామస్తులు డప్పు చ ప్పుల్ల నడుమ ఘన స్వాగ తం పలికారు. క్రీడా కారులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆ డుతూ అక్కడున్న వారిని ఉ త్సాహపరిచారు. ఈ సంద ర్భంగా మాజీ మంత్రి జోగు రా మన్న మాట్లాడుతూ యువత లో స్నేహభావం పెంపొందించేం దుకు పోటీలు ఎంతగానో దో హదం చేస్తాయన్నారు. క్రీడాకా రులను ప్రోత్సహించి వారి ప్రతిభను వెలికితీయలన్న ముఖ్య ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నామని, వారిని ప్రోత్సహిం చేందుకు ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు. గెలుపోట ములను సమానంగా స్వీకరి స్తూ ముందుకు సాగాలన్నారు. ఓడిన వారు మరింత పట్టుద లతో సాధన చేసి ఉన్నత ల క్ష్యాల వైపు అడుగులు వేయా లని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో దీపాయిగూడ మాజీ సర్పంచ్ బొల్లి గంగన్న, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు లింగారెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్, లోక చైతన్య రెడ్డి, లోక కృష్ణారెడ్డి, పండ్ల శిను, చుక్క బోట్ల కేశవ్, అల్ల కొండ అశోక్, రామ్ ప్రసా ద్, దేవర్దిగణేష్, బి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓ మనసా పరిశీలించు



**మామడ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** ఒక మోసగాడు, దుష్ట స్నేహితుడు అడవి జంతువు కంటే ప్రమాదకరం. అడవి జంతువు మీ శరీరానికి మాత్రమే హాని కలిగిస్తుంది, కానీ దుష్ట స్నేహితుడు మీ మానసిక ఆరోగ్యానికి హాని చేయగలడు. మనస్సు, శరీరం రెండింటిని ఆరోగ్యంగా ఉంచే రహస్యం ఏమిటంటే– గతం గురించి చింతించకండి, భవిష్యత్తు గురించి బాధపడకండి– కానీ వర్తమానంలో తెలివిగా, నిజాయితీగా జీవించండి తక్కువ పదాలు మాట్లాడండి, ఎందుకంటే పదాలకు ఎంతో శక్తి ఉంటుంది. ప్రతిరోజు ఒక కొత్త రోజు, నిన్న ఎంత కష్టమయినప్పటికీ, ప్రతిరోజు ఒక కొత్త ఉదయం , ఒక కొత్త ఆశతో పుడుతుంది. మీ వద్ద ఉన్న వస్తువులకు మీరు విలువ ఇవ్వకపోతే, మీరు ఎప్పటికీ సంతోషంగా ఉండలేరు. మనం గతంలో ఇరుక్కోకూడదు, భవిష్యత్తు గురించి ఎక్కువగా ఆందోళన చెందకూడదు, కానీ వర్తమానంలో జీవించాలి–ఆనందంగా జీవించడానికి ఇదే మార్గం తన మనస్సును జయించినవాడు కానీ కూడా జయించి తీరుతాడు జీవితంలో వేలాది యుద్ధాలు గెలవడం కంటే మిమ్మల్ని మీరు గెలుచుకోవడం మంచిది, అప్పుడు విజయం ఎప్పటికీ మీదే. దాన్ని మీ నుంచి ఎవరు లాక్కోలేరు. ఆనందంగా ఉండేవారు తమ దగ్గర ఉన్న దాని గురించి మాత్రమే ఆలోచిస్తే, ఉండలేని వారు తమ దగ్గర లేని వాటి గురించి మాత్రమే ఆలోచిస్తారు ఏదీ శాశ్వతం కాదు నిన్ను నువ్వు తిరిగి గురి చేసుకోకు ఎంతటి గుడ్డి పరిస్థితినైనా సరే మారిపోక తప్పదు. అవసరమైతే మాట్లాడు లేదంటే నిశ్శబ్దంగా ఉండు అయినంతవరకు సంభాషణల్లో ఇతరుల ప్రస్తావన వద్దు, ఉత్తమ సంభాషణలు సిద్ధాంతాల చుట్టూ తిరుగుతాయి, నీచమైన సంభాషణలు వ్యక్తుల చుట్టూ తిరుగుతాయి జనసంపాదన శాశ్వతం కాదు. మన జీవితం శాశ్వతం కాదు. శాశ్వతంగా నిలిచేది ఒక్కటే అదే మన మంచితనం ఎన్నడు ఈ ప్రపంచంలో ద్వేషాన్ని ద్వేషంతో ఆపలేము, ద్వేషించకుంటే మాత్రమే ద్వేషాన్ని నివారించగలం–ఇది ఎప్పటికీ వర్తించే సూత్రం మీ జీవితానికి ప్రశాంతత అయిన, మనశ్శాంతి అయినా మీ ఆలోచనల నుండి మొదలవుతుంది.కోపంగా ఉండడం అంటే రగిలి నిప్పును చేతిలో పట్టుకోవడం లాంటిది. నాన్ని ఇతరులపై విసిరి లోపలే నిన్ను దహించి వేస్తుంది.

ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతి సర్వేజనా;సుఖినోభవంతు;.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు 25 ప్రభారీలు ప్రముఖ పాత్ర పోషించాలి

• కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి) :** బిజెపి టీచర్స్, పట్టభద్రుల ఎ మ్మెల్సీ అభ్యర్థులను 25 ప్రబా రీలు ప్రత్యేక ప్రభారీలు కృషి చే సి గెలిపించాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదివారం ఆయుష గార్డెన్లో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల 25 ప్రభారీల సమా వేశానికి శాసనసభ్యులు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా అధ్యక్షులు ప తంగి బ్రహ్మానంద్, రితీష్ రాథోడ్, సుహాసిని రెడ్డి, ముస్తాపురి అశోక్, మయూరి చంద్ర, రాజు, విజయ్, బోయేర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గిలిపించాలి

◆ భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**సిర్పూర్ (టి) ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25 :** మండల కేంద్రంలోనీ నిరటి సత్యనారయణ నివాసంలో సోమవారం విలేకర్ల సం వేశంలో సిర్పూర్ ఎం ఎల్ ఏ. డా,,పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భాజపా టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలు భారతీయ జనతా పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ అంజి రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసన మండలిలో ప్రజా గొంతుకగా మీ పక్షాన నిలబడి ప్రభుత్వంతో కోట్లాడి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, దేశం కోసం ధర్మం కోసం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎనలేని కృషి చేస్తున్నారని, ప్రజల కోసం కొట్లాడేది భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని కావున భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ నిరటి రేఖ, నిరటి సత్యనారయణ ,మండల అధ్యక్షురాలు లావణ్య,నిరేటి రేఖ ఎల్ములె శంకర్, నేరెళ్ళ అశోక్, దుర్గం ప్రశాంత్, అశోక్ ఆర్యా, బానార్కర్ సాయి, పైడి విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి




**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికలలో భాగంగ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతు సోమవారం రోజున కనకాపూర్ మరియు వడ్యాల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీనాయకులు తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పక్షపాతి అని అన్ని వేళలా ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆలోచించే పార్టీ అని గుర్తుచేశారు.గత ప్రభుత్వం 317 ఆర్టికల్ తెచ్చి ఉద్యోగులను సమస్యలకు గురిచేసిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన కొనసాగు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 56000 ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు. నిరుద్యోగులు, టీచర్‌లు, పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా జనరల్ సెక్రటరీ మేకల రాజేంధర్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,పోతరెడ్డి,కనకాపూర్ గ్రామ అధ్యక్షులు నైనం రాకేష్,రఘు యాదవ్,మట్టేరి నవీన్,చంద్రకాంత్,బాలరాజు,ప్రశాంత్, వినోద్ మరియు యూత్ కాంగ్రెస్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



# 44వ జాతీయ రహదారిపై దగ్ధమైన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

- ప్రయాణికుల అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం - ప్రయాణికులంతా సురక్షితం
- బస్సు టైర్ పేలిన అలాగే బస్సు నడపడంతోనే ప్రమాదం
- జడ్చర్ల మండలం మల్లేబోయినపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై ఘటన




**జడ్చర్ల : ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** 44వ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్ బస్సు పూర్తిగా మంటల్లో దగ్ధమైంది ప్రయాణికుల అప్రమత్తతో బస్సులో 45 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు బెంగళూరు నుండి హైదరాబాద్ వెళ్తున్న ట్రావెల్ బస్సు కు జడ్చర్ల మండలం పల్లి వద్ద ఘటన చోటుచేసుకుంది ప్రయాణికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 11 గంటలకు%చీ-01-దీ%-2164 నెంబర్ గల సలీం ట్రావెల్ బస్సు 45 మంది ప్రయాణికులతో బెంగళూరు నుండి హైదరాబాద్ బయలుదేరింది. ఉదయం 4:30 గంటల వరకు సాఫీగానే బస్సు ప్రయాణం సాగించింది ఈ క్రమంలోనే మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలానికి చేరుకుంది ఘటన స్థలానికి ఒక ఐదు కిలోమీటర్ల దూరంలో బస్సు టైర్ పేలిపోయింది అయినా సరే బస్సు డ్రైవర్ ఓకే టైర్ మీద బస్సును ముందుకు అదే వేగంతో నడపసాగాడు కాసేపటికే బస్సు వెనక మంటలు అంటుకున్న విషయాన్ని బస్సులోని ప్రయాణికులు గమనించి డ్రైవర్ వద్దకు వెళ్లి డ్రైవర్ను అప్రమత్తం చేశారు దీంతో మల్లెబోయినపల్లి వద్ద బస్సును పక్కకు ఆపారు దిగి చూసేసరికి వెనకాల బస్సు కు మంటలు అంటుకొని అంతకంతకు పెరుగుతున్నాయి ముందుగా అక్కడే ఉన్న మట్టితో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు మంటలు పెరుగుతుండడంతో ప్రయాణికులు దిగిపోయారు పక్కనే పెట్రోల్ బంక్ లో ఉన్న ఫైర్ సేఫ్టీ లతో మంటలాడితే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది ఈ క్రమంలోనే బస్సులోని ఏసీ కి సంబంధించిన పరికరాలు వెళ్లిపోవడంతో దుస్తులు పూర్తిగా మంటల్లో చిక్కుకొని కాళీ బూడిదైంది ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పరు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై జామ్ అయిన ట్రాఫిక్ ను క్లియర్ చేశారు ఈ ఘటన పూర్తిగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ప్రయాణికులు అప్రమత్తం కాకుండా ఉండుంటే ఘోర ప్రమాదం సంభవించేదని తాము దేవుడి దయ వల్లనే సురక్షితంగా బతికి బయటపడ్డామని ఈ ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికులు ఆరోపించారు ఏదేమైనా ప్రయాణికులంతా సురక్షితంగా బయట పడడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.

### బ్యాంకు లావాదేవీల పై మహిళలకు
## అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్



**గద్వాల ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా గోడ పత్రికను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆవిష్కరించారు.జిల్లాలో ఈనెల 24 నుండి 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించి,బ్యాంకు లావాదేవీలపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహిళలకు పొదుపు, బ్యాంకులలో అకౌంట్ తెరవడం,బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం తదితర 65 అంశాలపై వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో బ్యాంకర్లు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి లతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 22 ఫిర్యాదులు



**గద్వాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజెఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ నాయకులు




**గద్వాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం యూనియన్ నాయకులు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కి,జర్నలిస్టులకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఇక్కడ ఉన్న సమస్యలను వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పూర్తిగా తీరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.గిరిబాబు ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, జాతీయ కౌన్సిలింగ్ నెంబర్ రంగమని, ఈసీ మెంబర్ జాన్, నాగరాజు, ముకుందరావు, సురేష్, వెంకట్రావు, రామన్ గౌడ్, రాఘవ గౌడ్, ఆరిగిద్ద చారి, విజయ్, పరమేశ్వర్ నాయుడు, సుధాకర్, సుదర్శన్ గౌడ్, సతీష్, తోటి జర్నలిస్టు పాల్గొన్నారు.

### ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే
## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు

**గద్వాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భూ వివాదాలకు సంబంధించిన పిర్యాదులు,కొడుకులు తల్లిదండ్రులు లను చూడక పోవడం,అన్నదమ్ముల మధ్య బాగా పరిష్కార పిర్యాదులు,లైంగిక వేధింపులకు సంబంధించిన పిర్యాదులు మరియు భర్త వేదింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్ధాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్పైలను,సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య పాల్గొన్నారు.



# సొరంగం ప్రాణ దాహార్తి తీర్చుకుందా?.!

- శ్రమిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ హైడ్రా, రెస్క్యూ టీం బృందాలు
- 8 మంది ప్రాణాలు కాపాడడానికి విశ్వప్రయత్నాలు
- 8 మంది బ్రతికి ఉన్నట్టా? లేనట్టా..? ఆశలు సన్నగిల్లుతున్న వైనం..!
- చిక్కుకున్న కుటుంబాలలో ఆందోళన మొదలైంది
- నిలువెత్తు బురద.. పీకల్లోతు నీళ్లు డి వాటరింగ్ చేస్తున్న బృందాలు
- మూడో రోజు సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు
- చివరి వరకు విశ్వ ప్రయత్నాలు కొనసాగించడమే
ప్రభుత్వ లక్ష్యం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు
- మూడో రోజు సందర్శించిన రాష్ట్ర భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి






**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలోని ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల ప్రాంతానికి టీబీఎం బోర్ మెషిన్ తో ఇంజనీర్లతో పాటు మిషన్ ఆపరేటర్లు కార్మికులు సొరంగం ప్రాంతంలో 13.5 కిలోమీటర్ల దూరంలో పనులు నిర్వహిస్తుండగా, అకస్మాత్తుగా జియో లాజికల్ సమస్యలు ఉత్పన్నం అవ్వడం ద్వారా సొరంగంలో నీళ్లతో పాటు మట్టి దిబ్బలు కులుతున్నట్టు గ్రహించిన ఆపరేటర్ ఇంజనీర్లు అప్రమత్తమై కార్మికులకు అలర్ట్ చేయడం ద్వారా బోర్ మిషన్ వెనుకాల ఉన్న 42 మంది కార్మికులు హాహాకారాలతో తమ పరాణాలను అరిచేతుల పెట్టుకుని పరుగులు తీస్తూ, క్రేన్ సహాయంతో సురక్షితంగా బయటపడ్డ సంఘటన చోటు చేసుకున్న విషయం విధితమే, కాగా నలుగురు క్షతగాత్రులకు సమీప ఆస్పత్రిలో చికిత్స అందిస్తూ మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ కి తరలించారు, విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి సంఘటనపై దిగ్భ్రాంతికి లోనై, సంబంధిత నీటిపారుదల శాఖ కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు తక్షణమే చాపర్ ద్వారా దోమల పంట సొరంగం ప్రాంతానికి చేరుకొని సంబంధిత శాఖల అధికారులతో పాటు ఎన్డిఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి బృందాలతో కలెక్టర్ ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించి చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా రెండో రోజు ఆదివారం సొరంగంలో ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ రెస్క్యూటివ్లతోపాటు పర్యాటక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వంటి గంటకు బృందాలతో లోపలికి వెళ్లి సుదీర్ఘంగా ఐదు గంటలపాటు సొరంగంలో ఉంటూ బృందాలకు కీలక సూచనలు చేస్తూ, మంత్రి జూపల్లి ఆదర్శంగా నిలిచారు. అదేవిధంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ బృందాలతో 13.5 కిలోమీటర్ల మేరకు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఆర్మీ రెస్క్యు దళాలతో సొరంగం లోపలకి వెళ్లడం జరిగిందని అక్కడ నీళ్లతో పాటు ఆ ప్రాంతం మొత్తం బుడదమయం అయిందని ఆయన వ్యాఖ్యానించారు, అక్కడ నిలువెత్తు బురద నీళ్లతో సాహసం బృందాలు చేస్తున్నాయని, సురంగంలో చిక్కుకున్న ఎనిమిది జాడ ఇంతవరకు తెలియాల్సి ఉందని, అక్కడ ఆ ప్రాంతంలో ఎలాంటి శబ్దాలు కానీ సొరంగంలో చిక్కుకున్న వాళ్ల పేర్లు పెట్టి పిలిచిన స్పందన కనిపించడం లేదని లోపల చిక్కుకున్న వారిపై ఆశలు సన్నగిల్లుతున్నాయని మీడియా ప్రకటన ద్వారా వివరించారు. ఏది ఏమైనాప్పటికీ రక్షించడానికి ఆర్మీ నేవీ బృందాలతో పాటు నూతన టెక్నాలజీ యూకోప్మెంట్స్ తో సహా చర్యలు చేపట్టి ఆపరేషన్ నివృత్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పూర్తి నీళ్లతో పాటు లోపల భయంకరమైన పరిస్థితి నెలకొందని వాయువు అందక వాతావరణం దాపరించిందని తద్వారా చాలా ఇబ్బందికరమైన సంఘటనలను ప్రత్యక్షంగా సొరంగం లోపల చూసామని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా పైనుంచి డ్రిల్లింగ్ చేయాలన్న 400 మీటర్ల లోపల ఉన్న ప్రాంతాన్ని డ్రిల్లింగ్ చేయడం సాధ్యం కాదని ఎక్కడ నుంచి కూడా డ్రిల్లింగ్ చేసి వెళ్లే ఆస్కారం లేదని కేవలం సొరంగం మార్గాన అన్ని సమస్యలను అధిగమిస్తూ వృధా వాటర్ డీగ్రేట్ చేస్తూ, సమస్యను పరిష్కరిస్తామని మీడియా సమావేశం జూపల్లి వివరించారు. అదేవిధంగా ఈ ఘటనపై ప్రధాన నరేంద్ర మోడీ తో పాటు గవర్నర్ సీఎం రేవంత్ రెడ్డి జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఈ ఘటనపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగ్రాంధికి లోనవుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. లోపల ఎలాంటి శబ్దాలు కానీ వినిపించడం లేదని టీబీఎం డ్రిల్లింగ్ మిషన్ కూడా లీకేజీ వాటర్ తో వెనక్కి రావడం జరిగిందని సంఘటన జరిగిన ప్రాంతానికి అర కిలోమీటర్ దూరంలో బృందాలు ఉన్నాయని మట్టి దిబ్బలు తొలగించి వాటర్ డిగ్రేట్ చేసే విధంగా సొరంగ లోపల ఆపరేషన్ జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. దీంతో సొరంగంలో చిక్కుకున్న కుటుంబాలు మా వాళ్లు బ్రతికి ఉన్నారా? లేక విగుత జీవులయ్యారా..! లేక సొరంగం ప్రాణ దాహార్తి తీర్చుకున్నారదా..? అని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి జానారెడ్డి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నత అధికారులతో కలిసి టన్నెల్ వద్ద చేరుకొని, జరిగిన సంఘటన గురించి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కొనసాగుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు.

**సొరంగంలో జరిగిన సంఘటన చాలా బాధాకరం మంత్రి కాంపిటీ రెడ్డి వెంకట్ రెడ్డి**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ సొరంగంలో పనుల నిమిత్తం శనివారం టిబిఎమ్ మిషన్తో పనుల్లో భాగంగా ఇంజనీర్లు ఆపరేటర్లు కార్మికులు వెళ్లడం, అక్కడ పనులు చేస్తుండగా జియో లాజికల్ ప్రాబ్లం వల్ల సొరంగం లోపలికి నీళ్లు లీకేజీ తో పాటు బురద అత్యంత వేగంగా రావడం ద్వారా ఈ సంఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని రోడ్ల భవనాల శాఖ మంత్రి హెూమ్టిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు, కొంతమంది కార్మికులు అలర్ట్ అయ్యి హుటాహుటిన పరుగులు తీస్తూ, క్రేన్ సహాయంతో బయటపడడం అదృష్టమని, మిగతా 8 మంది టీబీఎం మిషన్ ముందర ఉండటం ద్వారా బురద నీళ్లలో చిక్కుకోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. వేల కిలోమీటర్ల దూరం నుంచి ఈ ప్రాంతంలో పనిచేయడానికి వచ్చిన కార్మికుల అధికారుల ప్రాణాలు కాపాడుతున్న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని తద్వారా ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్బిఐ ఆర్మీ నేవీ దళాలతో చర్యలు జరుగుతున్నాయని, మేము కూడా లోకో ట్రైన్ లో వెళ్లి సొరంగ మార్గం వద్ద పరిశీలించడం జరిగిందని ఏది ఏమైనప్పటికీ మరి అన్ని దళాలను రప్పించి ప్రాణాలు కాపాడే విధంగా చర్యలు చేపట్టుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు

**పనులు ప్రారంభంలోనే సొరంగంలో ఘటన బాధాకరం మాజీ మంత్రి జానారెడ్డి**

నల్గొండ ఉమ్మడి జిల్లాలకు సాగునీళ్లు త్రాగునీళ్ళే ఇచ్చే లక్ష్యంతో అప్పటి ఉమ్మడి రాష్ట్రం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2005లో 2,200 కోట్ల వ్యయంతో ప్రభుత్వపరంగా పరిపాలన అనుమతులు ఇస్తూ ,ఈ టన్నల్ పనులను ప్రారంభించడం జరిగిందని మాజీ మంత్రి జానారెడ్డి పేర్కొన్నారు. ఈ సురేంద్రం ద్వారా 30 టీఎంసీల నీళ్లతో పాటు ఎన్నో వందల గ్రామాలకు త్రాగునీళ్లు అందించి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టాలని నేపథ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో టన్నెల్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు, ఈ పనులను అమెరికాకు చెందిన రాబిన్ జయప్రకాష్ కంపెనీలు పనులు దక్కించుకుందన్నారు .కాగా ఇన్ లెట్, అవుట్ లెట్ రెండు మార్గాల ద్వారా సొరంగ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు, పనులు జరుగుతున్న సందర్భంగా సొరంగంలో మూడు మీటర్ల మేర సొరంగం కప్పుకోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు, సొరంగంలో వందల సంఖ్యలో ఎన్డిఆర్ఎఫ్ ఎస్బిఆర్ఎఫ్ నేవీ బృందాల ఆధ్వర్యంలో సహాయ చర్యల రెస్క్యూ జరుగుతుందని ఆయన తెలిపారు.

**ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్**

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలపై రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశంలో ఉన్నత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ, లోపల చిక్కుకున్న వారిని కాపాడాలని రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ సూచించారు

## డీఈఓకి వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేసిన సురేష్ మహారాజ్

- ప్రభుత్వ ఉపాధ్యాయులు అక్రమ వ్యాపారస్తులుగా మారినారు
- ఉపాధ్యాయులు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన వారు రియల్ ఎస్టేట్ దందా కొనసాగిస్తున్నారు
- పిల్లలు ఏమైపోతే మాకెందుకు మాకు పైసలు సంపాదన కావాలి అన్నట్టుగా ఉపాధ్యాయులు ఉన్నారు
- ఉపాధ్యాయులు ఆడిందే ఆట పాడిందే పాట



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24:** అలంపూర్ నియోజకవర్గ ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన సురేష్ మహారాజు,గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ విధులకు వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యంచేస్తున్నారని సురేష్ మహారాజ్ జిల్లా విద్యా అధికారి డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్ రామకృష్ణ కి ఫిర్యాదు అందజేశారు.అనంతరం సురేష్ మహారాజ్ మాట్లాడుతూ..ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ ఉద్యోగ పరిమితులను ఉల్లంఘించివ్యాపారాలలో పాల్గొంటున్నారు. సిసిఎస్ కండక్ట్ రూల్స్,1964 %-% రులే 15 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారం చేయరాదు.ఐపీసీ సెక్షన్ 168 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల వ్యాపార లావాదేవీలునేరంగాపరిగణించబడతాయి విద్యార్థులకు పూర్తి సమయం కేటాయించకుండా వ్యాపారాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అక్రమ సంపాదనను భాగస్వాముల పేర్లపై దాచుతూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను ఎగ్గొడుతున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు సమర్థమైన బోధన అందించకుండా వ్యాపారాల్లో పాల్గొనడం సరికాదు విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓని కోరుతున్నాను విద్యా రంగంలో అవినీతిని అరికట్టాలంటూ ప్రజల డిమాండ్.

## భార్యను వేధించిన కేసులో భర్త రిమాండ్‌కు తరలింపు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి24:**నారాయణపేట జిల్లా మద్దూరు మండలం హన్మే నాయక్ తండా కు చెందిన భాస్కర్ నాయక్ తాగుడుకు బానిసై ఎలాంటి పని చేయకుండా తన భార్యను అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధిస్తూ తేదీ. 28.01.2025 నాడు మద్యం తాగి వచ్చి కట్టెతో కొట్టగా ఆమె కుడి చేతికి మరియు ఇతర శరీర భాగాలకు గాయాలైనాయి,భార్య దేవి భాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది,వీరికి ఇద్దరు మగ ఒక ఆడ సంతానం కలరు,ఇట్టి కేసులో నిందితుడు అయిన భాస్కర్ నాయక్ ను రిమాండ్ నిమిత్తం కోస్గి కోర్టు నందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ 12 రోజులు రిమాండ్ విధించినారు.



### పాలెం వ్యవసాయ
## కళాశాలలో పిఎం కిసాన్ నిధుల విడుదల




**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 24ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల పరిధిలోని పాలెం వ్యవసాయ క్షేత్రంలో రైతు సోదరులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పీఎం కిసాన్ 19వ విడత డబ్బులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్‌లోని భగల్పూర్ నుండి విడుదల చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పిఎం కిసాన్ నిధులను ఏ విధంగా వాడుకుంటున్నారని రైతులను అడిగి అడిగి తెలుసుకున్నారు. బిజినపల్లి మండలం మమ్మయపల్లి గ్రామానికి చెందిన రైతు తమ్మడి లక్ష్మయ్య మాట్లాడుతూ 2019 నుండి ఇప్పటివరకు 18 విడుదల పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని పంటలకు ఎరువులు, పురుగు మందులు కొనడానికి పి.ఎం కిసాన్ ను వినియోగించుకుంటున్నామని సంతృప్తి వ్యక్తం చేసాడు.అనంతరం అధికారులు రైతు లక్ష్మయ్య ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్,వ్యవసాయ అధికారులు,వివిధ గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు





* జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
* ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
* పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి24 (ప్రజాజ్యోతి)** వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలసంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్చాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయ లక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు, పిఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసిన బంజారా నాయకులు



**గీసుగొండ,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):** పరకాల నియోజకవర్గంలోని బంజారా ప్రజల సమస్యలను పరిష్కరించాలని బంజారా నాయకులు అన్నారు.సోమవారం రోజున జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో బానోతు రాఘువేంద్ర,ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్,వాంకుడోత్ స్వామి,బోడ హరి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించండి

-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీ.కే.రాంబాబు



**సంగెం,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** టీచర్స్ ఎమ్మెల్సి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని అధిక మెజార్టీ తో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు.సోమవారం రోజున 16వ డివిజన్ ప్రచారంలో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గమ్మ ఆలయనిర్మాణానికి ఆర్థిక సాయం



**మంగపేట, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం బోర్ నర్సాపూర్ లోని కనకదుర్గమ్మ తల్లి అమ్మవారికి గతంలో విగ్రహదాత అయిన కి. శే.జగవంగుల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ మంగపేట వారి కుమారుడు జవంగుల రవీంద్ర, నాగ సరిత దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణానికి తమవంతుగా ఐదు వేల రూపాయలను సోమవారం ఆలయ పూజారి వేణు కి అందజేశారు.ఈ సందర్బంగా వేణు మాట్లాడుతూ ఆ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు వారికి వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని రోజు పూజలో వేడుకోవడం జరుగుతుంది అని ఆయన తెలిపారు అమ్మవారి ఆలయం నిర్మాణం లో ఉంది ఇంకా దాతలు ఎవరైనా సహకరించి ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.

## కర్ర శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం కొండూరు గ్రామం బీ.జే.పీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి కర్ర ఆశీ రెడ్డి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్ ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి గ్రామస్తులు తదితరులు,మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## గాడి పెల్లి సారంగం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబాలకు అండగా ఎస్.అర్ అర్.ఫౌండేషన్.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారం గాడిపెల్లి సారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసినఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, కొమ్ము రాజు,ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో యదేచ్ఛగా మిర్చి దందా

* పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు
* లైసెన్సు లేకుండా మిర్చి కనుగోలు
* వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
* మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
* బిఎస్పి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం



**వెంకటాపురం,ఫిబ్రవరి24 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మిర్చి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని రైతులను మోసం చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ కు,వ్యవసాయ శాఖ అధికారి ఏవో శ్రీ కన్యకు బీఎస్పీ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని అన్నదాతలు నమ్ముకున్న మిరపసాగు ఆశించినంత స్థాయిలో ఆశాజనకంగా లేదని,ఆది నుంచి పంటకు నల్లి,తామర పురుగు తెగుళ్ల ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టినా సరైన దిగుబడులు రాలేదని,గుంటూరు,వరంగల్ మార్కెట్లలో క్వింటాకు అతి తక్కువ ధర పలుకుతుండడంతో రైతు చేతిలో చివరకు అప్పులే మిగిలిలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చి రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు అధిక మొత్తంలో నష్టపోతున్నారని అన్నారు.వ్యాపారస్తులు రైతులకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చాక తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు.మిర్చి కనుగోలు చేయడానికి ఎలాంటి లైసెన్సులను కలిగి లేరని,అదేవిధంగా కాటాకు గవర్నమెంట్ వేసిన సీలు లేదని తెలిపారు.గవర్నమెంట్ కు చెస్ రూపంలో చెల్లించవలసిన రుసుము కూడా చెల్లించకుండా మోసం చేస్తున్నారని అన్నారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతూ రైతులకు పెట్టుబడి పేరుతో అధిక మొత్తంలో మోసం చేస్తూ మిర్చి వ్యాపార దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని అన్నారు.రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యాపారస్తులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిఎస్పి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపాక సూర్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్.

**రాయపర్తి, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్.రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో సోమవారం బి .ఆర్ .ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పోలేపక సూరయ్య భార్య సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసినఎస్.అర్.అర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీరంగు కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఏస్.అర్.అర్. ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సదా శ్రీనివాస్, కొమ్ము రాజు, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, పోలేపక బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన దుబ్బిరి రేణుక ఇటీవల అనారోగ్యంతో మరణించింది.రేణుక కూతురు రచన అనాథగా మిగలడంతో మండల కేంద్రంలోని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యంలో ఉపాధ్యయుల బృందం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చిన్నారి రచనకు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు స్వాతి,శ్రీదేవి, లక్ష్మి,సహిస్త తఫీమ్,మురళీ,వివేక్,నరేష్,రాజేంద్ర ప్రసాద్, ఏవిఆర్ చార్యులు,యూత్ అధ్యక్షుడు గారే వెంకటస్వామి,గారే వెంకన్న,రమేష్,విష్ణు,మదు,వినయ్,సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్

**మంగపేట, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పాయం శీను ఆయన కుటుంబ పరిస్థితి చూసి ఆ పేదరికాన్ని గమనించి పాయం శీను దశ దిన కర్మలకు శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె అందించడం జరిగింది.మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేదలు కష్టమంటే ఆదుకునే మనసున్న మనిషి ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారు మా పరిస్థితిని తెలుసుకొని ఈ సహాయాన్ని అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోటి, మురళి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# బి.ఆర్.ఎస్ చేస్తున్న ఆరోపణలు నిరాధారణమైనవి



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య

**కొత్తగూడ ఫిబ్రవరి24 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయినాయి గతంలో కంటే ఎక్కువగా వ్యవసాయ బోరు వేసినారు పెద్ద మొత్తంలో వ్యవసాయ రంగం కూడా పెరిగింది.నాణ్యమైన విద్యుత్తు రోజు 22 గంటల ఉచిత విద్యుత్తు ను అందిస్తున్నాము.కావాలనే టీఆర్ఎస్ పార్టీ కొందరు నాయకులు కావాలని మంత్రి డాక్టర్ సీతక్క వారు చేస్తున్న అభివృద్ధి పనులపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారు కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల ప్రజలకు వ్యవసాయ రంగంలో ప్రధానంగా రెండు పంటలు పొండాలని విద్యుత్ సౌకర్యం నిరంతరం ఉండాలని బత్తులపల్లి , కోమట్లగూడెం, కామారంలో విద్యుత్ నూతన సబ్ స్టేషన్ లో ఏర్పాటు కోసం మరియు 133/ 33 కేవి మడగూడెంలో నూతనంగా సబ్ స్టేషన్ మంజూరు కోసం ప్రయత్నం చేస్తున్నారు.ఏడాదిలోనే ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ & గంగారం ఉమ్మడి మండలాలకు వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి తక్కువ సమయంలోనే గిరిజనులకు మరియు గిరిజన నేతరుల అభివృద్ధి దృష్టి పెట్టుకొని రెండు ప్రాంతాలను సస్యశ్యామలంగా ఉండుట కోసం రహదారులన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి బాటలో ఉండాలని కంకణ బద్ధులై వందల కోట్ల నిధులు తెచ్చి ఈ ప్రాంతాలకు నిస్వార్థంగా నిధులు తెచ్చిన ఘనత డాక్టర్ మంత్ర సీతక్క గారికి దక్కుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబాలకు అండగా ఎస్.అర్.అర్ ఫౌండేషన్.రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర చిన్న కుమారుడు చిర్ర నితిన్ ఇటీవల మరణించగా, సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఏస్.అర్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,పార్టీ ముఖ్య నాయకులు సత్యనారాయణ రావు, పులి సోమయ్య గౌడ్, పెండ్లి వెంకన్న, ఎనబోతుల మల్లేష్, దేవేందర్,పూస కుమార్,షాహనాజ్ పాషా, మైను పాషా, పెండ్లి నరేష్, పెండ్లి అనిల్, ల్యాదల్లా ప్రశాంత్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పోలేపాక సూర్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**రాయపర్తి, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్.రాయ పర్తి మండలం ఊకల్ గ్రామంలో సోమవారం బి .ఆర్ .ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పోలే పక సూరయ్య భార్య సుశీల ఇటీవల అనా రోగ్యంతో మరణించగా, వారి కుటుంబ స భ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసినఎస్.అర్.అర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన రాయపర్తి మండల మాజీ జడ్పీ టీసీరంగు కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఏస్.అర్.అర్. ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,బి.ఆర్.ఎస్ పా ర్టీ ముఖ్య నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సదా శ్రీనివాస్, కొమ్ము రాజు, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, పోలేపక బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి)** ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, రఘునాథపల్లి మండల వాస్తవ్యులు చీమలపాటి మహేందర్ జీ తల్లి చీమలపాటి రాధాబాయి ఇటీవల మర ణించగా నేడు వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేందర్ జీని, వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లాగ్రంథాలయాల చైర్మన్ మారిజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ చైర్మన్ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:
ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులను సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా, మండల ,గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని,





దానివల్ల ఫిర్యాదుదారులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. ముఖ్యంగా వెంటనే పరిష్కారం అయ్యే వాటికి తక్షణ పరిష్కారం చూపించాలని, పై స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఇదే విధంగా మండల, గ్రామస్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారం చేసినట్లయితే జిల్లాలోని పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం 67 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ కు, జిల్లా అధికారులకు సమర్పించారు. ఈ సోమవారం వ్యక్తిగత అంశాలు, రెవెన్యూ, భూములకు సంబంధించిన అంశాలకు సంబంధించిన వాటిపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్.

నడిగూడెం ,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి





నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ తో కలసి రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ ఐఏఎస్ సోమవారం పరిశీలించారు. హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి, డీఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, ఎంపీడీవో దాసరి సంజీవయ్య,హౌసింగ్ ఏఈ జె.మూర్తి, ఎంపీఓ విజయ్ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..


## గుర్తుతెలియని లారీ ఢీకొని వ్యక్తి మృతి

దామరచర్ల,ఫిబ్రవరి 24, ( ప్రజాజ్యోతి ):
దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారు హర్యానా దాబా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని లారీ ఢీకొని శంకరశెట్టి వెంకట చంద్రశేఖర రావు (38 ) మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు,స్థానికుల వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ చెందిన లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న మృతుడు చంద్రశేఖర రావు తన మోటార్ సైకిల్ పై ఇంటి నుండి దామరచర్ల మండల కేంద్రం వైపు వస్తుండగా, ఆంధ్ర నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న గుర్తుతెలియని కంటైనర్ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ చంద్రశేఖర్ బైకును వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో కిందపడిపోగా అతనిపైనుండి లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పి.హరినాథ్ తెలిపారు.



## జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షులు నియామకం.

నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:
జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని నడిగూడెం గ్రామానికి చెందిన మొరిశెట్టి వెంకట రమణారావు, బృందావనపురం గ్రామానికి చెందిన రేపాల పురుషోత్తం లను ఎన్నిక చేసినట్లు ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరావు తెలిపారు.సోమవారం కోదాడలో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందించారు.ఈ కార్యక్రమములో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నూనె నాగన్న పాల్గొన్నారు..



# ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ జరగాలి

### మార్చి 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు పరీక్షల సందర్భంగా 144 సెక్షన్ విధింపు అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:
మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులకు సూచించారు. సోమవారం అయన తన చాంబర్లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 28722 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 18666 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదవ తరగతి పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలు, 3 ప్రైవేటు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టిఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకు వెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్లను పదవ తరగతి పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా



నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్ కాపీ, మాల్ ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ఫోన్ అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, విద్యుత్, మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, సమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్
- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 వ సెక్షన్ అమలు
- బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం
- పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ఇతరులు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఈ నెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా నేడు సాయంత్రం 4.00 గంటల నుండి 27 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని పేర్కొన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు రాజకీయపరమైన ఎస్ఎంఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.
48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లా యేతర వ్యక్తులు ఎవరు జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని వెల్లడించారు. అలాగే



మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం అమ్మకాలపై నిసేదం ఉంటుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించే మార్చి 3 న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

- విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు
- పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు
- రాష్ట్రంలోనే ఆదర్శంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం
- రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ. సీతారామయ్య

కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో 23వ జన్మదిన వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఫిబ్రవరి నెలలో



జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు,రఘువర ప్రసాద్, హనుమారెడ్డి, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, వరప్రసాద్,భ్రమరాంబ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్వీ హై స్కూల్ విద్యార్థిని


కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని స్థానిక ఎస్వి హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న సిరికొండ శేషశ్రీ అండర్ 14 క్యాటగిరి కటా విభాగం, కుమిటే లలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. శనివారం హైదరాబాదులోని



ఎల్బీనగర్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన శేషశ్రీ ని పాఠశాల ప్రిన్సిపల్ వల్లి పద్మ అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటుగా భవిష్యత్తులో తమను తాము రక్షించుకునేందుకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి గోల్డ్ మెడల్ సాధించేలా ప్రోత్సహించిన మాస్టర్ వెంకటేష్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అభినందించారు.

## చెరువు గట్టు దేవస్థానంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ) సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి స్వామి దేవస్థానం నందు సోమవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, జేరి పోతుల భరత్ గౌడ్, , నల్ల వెంకన్న, పుల్లెంల అచ్చాలు, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, నల్ల వెంకన్న, పాల్గొన్నారు.



## కోడ్ అమల్లో ఉంది...

### శివరాత్రి అంటూ సాంస్కృతిక కార్యక్రమాలు అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు

### – వాడపల్లి ఇంచార్జ్ ఎస్ ఐ సి. హెచ్. వెంకటేశ్వర్లు

దామరచర్ల,ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి ): జిల్లాలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శివరాత్రి పర్వదినం అంటూ ఎవరైనా గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, రికార్డింగ్ డ్యాన్సులు, పాట కచేరీలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వాడపల్లి ఇంచార్జ్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది కృష్ణ పట్టి ప్రాంతాలలో పర్వదినాలను పురస్కరించుకొని రాజకీయ పార్టీల పేరిట పోటా పోటీగా డ్రామాలు, రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుంటుండటం ఆనవాయితీగా వస్తుందని ప్రస్తుతం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మహాశివరాత్రి సందర్భంగా వాడపల్లి లో డ్రామాలు నిర్వహిస్తున్నట్లుగా వాల్ పోస్టర్లు, ఫేస్బుక్, వాట్సప్ లలో కొందరు ప్రచారం చేస్తుండటం గమనార్హం.



## షొటో ఖాన్ కరాటే పోటీల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):
జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో తుంగపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. రంజిత తెలిపారు. మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ,



పాఠశాల అధ్యాపక బంధం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండలో ఈనెల 23వ తేదీన జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ నల్లగొండ ఆధ్వర్యంలో షోటో ఖాన్ తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ కరాటే పోటీలు నిర్వహించారని,ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులైన సిహెచ్, జ్యోతిక, వర్షిని, ఎల్ అంజలి లు ప్రథమ స్థానంలో రాణించి బంగారు పతకాలు సాధించగా, సాత్విక, భావన, అక్షయ, రితిక లు ద్వితీయ స్థానంలో రాణించి వెండి పతకాలు, సర్టిఫికెట్లు సాధించడం అభినందనీయమన్నారు. తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలన్నారు. విద్యార్థినిలు కరాటే లో చక్కని ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ బంటు రామారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బంటు రామారావు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి టన్నల్ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు.

దేవరకొండ, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )
దోమలపెంట ఎస్ ఎల్ బి సి టన్నల్ –1 అంతర్భాగంలో జరిగిన ప్రమాద స్థలం వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలను మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్





సొరంగ మార్గాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులతో చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...టన్నెల్ అంతర్భాగంలో చిక్కిన ఎనిమి మంది సిబ్బందిని కాపాందుకు రక్షణ దళాలు ముమ్మరంగా సహాయ చర్యలు చేపడుతున్నాయని తెలిపారు.జాతీయ స్థాయిలో ఉత్తమ నైపుణ్యం కలిగిన రక్షణ దళాలు ఈ సహాయక చర్యలో భాగం కావడం వల్ల పరిస్థితి తీవ్రతను అతితక్కువ సమయంలోనే అధుపు చేశాయని తెలిపారు. రక్షణ దళాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతుకల్పిస్తుందని తెలిపారు.వీలైనంత తక్కువ సమయంలోనే ప్రమాదంలో చిక్కుకున్న బాధితులను రక్షిస్తామని తెలిపారు. చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటికి తీసుకు రావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాలు నాయక్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మేజారిటితో గెలపించాలి

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాదన్యత ఓటు వేసి భారీ మేజారిటితో గెలపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీదర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,విద్యావంతులు, మేధావులు,యువకులంత ఏకమై రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాదాన్యత ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన ఎడాధిన్నర కాలంలో 50 వేలకి పైగా ఉద్యోగాలని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఆయా ప్రైవేటు రంగాలలో విధులు నిర్వహిస్తున్న పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పలు విద్యా సంస్థలను నడుపుతున్న ఉట్కూరి నరేందర్ రెడ్డి పట్టభద్రుల భరోసా పేదల పెన్నిధి అని విద్యా వ్యవస్థ పట్ల పట్టు కలిగిన విద్యావేత్త విద్యావంతుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి నరేందర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఏల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు పారుఖ్ సాబ్, శివకుమార్, మహేష్ రెడ్డి,నాగిరెడ్డిపేట్ వాడి గ్రామధ్యక్షులు సాయాగౌడ్,పర్వతరావు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న (గురువారం) ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్టుల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ఆయా యాజమాన్యాలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ పట్ట భద్రులు, ఉపాధ్యాయుల కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన ఉద్యోగులు ఓటుహక్కు కలిగియున్న వారు వారి ఓటును వినియోగించుకొనుటకు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని, ఆయా కార్యాలయాల అధికారులు అట్టి సెలవును మంజూరు చేయవలసిందనీ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు

– కామారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించాలి
– తుది జాబితాలో ఉన్న వారి ఓట్లను యధావిధిగా ఉంచాలని నిరసన
– తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఉపాధ్యాయుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తుది జాబితాలో ఉన్న ఓట్లను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తొలగించడం సరికాదని తుది జాబితాలో ఉన్న వారందరినీ ఓటు వేయడానికి అనుమతించాలని ఈ విషయమై కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహేందర్ రెడ్డి పేరుతో తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని కొందరు ఎమ్మార్వోలు అవగాహన లోపంతో ప్రైవేటు అధ్యాపకులు ఉపాధ్యాయుల ఓట్లను తొలగించారని,అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి తుది జాబితాలో ఓట్లు వచ్చిన తర్వాత ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు, తప్పుడు ఫిర్యాదు చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకులు తమకు అనుకూలంగా ఓటు వేయరని దురుద్దేశంతో ఒక ఉపాధ్యాయ సంఘం వారు ఈ పనిని చేయడం వారి యొక్క అవివేకానికి నిదర్శనం అని అన్నారు, ప్రజాస్వామ్యంలో ఉన్నత విద్యావంతుల ఓట్లను తొలగించడం చాలా బాధాకరమని దీనిపైన జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అర్హులైన వారందరి ఓట్లను యధాతథంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం పట్టణ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,బీమా గౌడ్,రవి,శ్రీధర్ లు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ అమలు పరచాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** వసతి గృహాలు, రెసిడెన్షియల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అలాగే శుద్ధమైన త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కూరగాయలు, పప్పు దినుసులు, బియ్యం నాణ్యత గల సరుకులు కాంట్రాక్టర్ నుండి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రుచికరమైన భోజనాన్ని వండిన వెంటనే రుచి చూసిన తరువాత పిల్లలకు పెట్టాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని, హైజనిక్ భోజనం మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. వసతి గృహాల్లో అవసరమైన పనుల ప్రతిపాదనల మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, బి.సి., మైనారిటీ సంక్షేమ అధికారులు రజిత, స్రవంతి, దయానంద్, ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకే టీజెఎస్ మద్దతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకే మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ జన సమితి నాయకులు తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్ ఆదేశాల మేరకు సోమవారం నిజామాబాద్ నగరంలో పార్టీ నేతల అత్యవసర సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి, టీచర్స్ స్థానం కోసం పోటీ చేస్తున్న వై.అశోక్ కు తమ పార్టీ మద్దతు ప్రకటిస్తుందని టీజెఎస్ నేతలు దువ్వ వెంకట్, కిరణ్ తెలిపారు. నరేందర్ రెడ్డి , అశోక్ ల గెలుపు కోసం తాము విస్తృతంగా ప్రచారం చేస్తానని పేర్కొన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, సంక్షేమ స్కూల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లతో నిర్వహించిన విద్యాశాఖ రివ్యూ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, పక్కా ప్రణాళికలతో పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత కు కృషిచేసి జిల్లాను అగ్రభాగంలో నిలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. తరచూ విద్యార్థి వారిగా, విషయవారిగా ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి పిల్లల ప్రగతిని బేరీజు వేసుకోవాలని, విద్యార్థులను 500 పైగా, 400 పైగా, 360పైగా, 300 మార్కుల పైగా, కచ్చితంగా పాస్ అయ్యేలా ఇలా విభాగాలుగా విభజించుకొని, టీచర్స్ పిల్లల్ని దత్తత తీసుకొని ఫలితాలను పెంచే విధంగా కృషి చేయాలని కోరారు గత సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులతో,అతి తక్కువ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా సమీక్షించి ఫలితాలను మెరుగు పరచుకోవాలని సూచించారు. ఫలితాలలో వెనుకబడిన పాఠశాలలు విద్యార్థుల ప్రగతిని మరింత పెంచాల్సినటువంటి అవసరం ఉందని అందుకు అనుగుణంగా ప్రతి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఎఫ్ ఎల్ ఎన్ లో విద్యార్థుల ప్రగతిని మరింత పెంచాలని , విద్యార్థుల కనీస సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం కచ్చితంగా పాటించాలని పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ కచ్చితంగా అందజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అడవి లింగాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నరసింహారావు విద్యార్థులను పరీక్షలకు ఎలా సన్నద్ధం చేయాలి, ఎటువంటి బోధనా వ్యూహాలు అవలంబించాలి అన్న దానిపై ప్రత్యేక%శీ%గా పవర్ పాయింట్ ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు, పరీక్షల విభాగ అసిస్టెంట్ కమిషనర్ బలరాం, డి సి ఈ బీ కార్యదర్శి లింగం, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవెందర్, వెంకట రమణారావు, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

– మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి







**రామారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని చిన్నారుల మెరుగైన వైద్య ఖర్చులకోసం నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం మండలంలోని స్కూల్ తండకు చెందిన ఇద్దరు అక్క చెల్లెలు క్రిమిసంహారక మందు సేవించి ఎల్లారెడ్డిపేటలో చికిత్స పొందుతున్నారని, కుటుంబ సభ్యుల ఆవేదనకు స్పందించి కుటుంబం కడు పేదరికంలో ఉన్నారని, వైద్య ఖర్చుల లో భారంగా స్కూల్ తాండ కాంగ్రెస్ నాయకులు గంగావత్ రవీందర్ మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉన్న వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయాన్ని నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా అందివ్వడం జరిగింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. దాతలు పెద్ద మనసుతో తమ యొక్క సహాయాన్ని ఫోన్ పే నెంబర్.9948484515 కు పంపించగలరని కుటుంబ సభ్యులు గా కోరారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు

– అబద్దాల బీజేపీని ఓడించండి
– అనుభవజ్ఞుడు, విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి
– సీపీఎం కామారెడ్డి జిల్లా కమిటీ పిలుపు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** సోమవారం స్థానిక పాత్రికేయుల భవన్ లో సిపిఎం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్,మెదక్, ప్రస్తుత 4 జిల్లాల సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని, కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని తీసుకు రాలేదని, నిజామాబాదుకు పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్ర బడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేదని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ కేంద్రంలో అధికారన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నే అని 13 జిల్లాల కార్యదర్శిల అభిప్రాయం ,సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి అయిన వూట్కూరి నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నమని నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కామారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు ముదా%శీ% అరుణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు చోట్ల మాదే విజయం..!

– జాతీయ బీజేపీ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ధీమా
– కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే
– ఎల్లారెడ్డి బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ







**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఈనెల 27న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి గెలవడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థులు గెలిచేలా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, అంతేకాకుండా ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని ఆమె ఆరోపించారు. 100 రోజుల్లో ఆరోగ్యానికి అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి సర్కారు 14 నెలలు గడిచిన వీటిని పూర్తిస్థాయిలో ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల అప్పుడే అధికారం కోసం ప్రజలను మోసగిస్తూ హామీలను మరిచిపోతుందని ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గంటలు అమలు చేయకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సవాల్ చేశారు. శాసనమండలి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకతతో ఉన్నారని రాష్ట్ర భవిష్యత్తు కోసం భాజపా అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. అన్నిచోట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందని మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో తుడుచుకుపెట్టుకోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు రావలసిన డిఏలు పెండింగ్లో ఉన్నాయని, 2023లో కేంద్రం పిఆర్సి అమలు చేసిన రాష్ట్రంలో ఇంతవరకు దాని ఉసేత్తడం లేదని అన్నారు. ఆర్థిక సంక్షేమంలో చిక్కుకున్న ఈ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియదని ఆమోయమ పరిస్థితి ఉందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిలదీసేందుకు తమ పార్టీ సిద్ధమవుతుందని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేస్తే. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత విధానాలకు పాల్పడుతూ అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీసింది అని విమర్శించారు. 14 నెలలైనా జాబ్ క్యాలెండర్ ఉద్యోగ భృతి గురించి ఉచితడం లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా బిజెపి సత్తా చూపి అధికారులకు రావడం ఖాయమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనమే ఓటర్లు ఆదర్శంగా తీసుకొని అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజు,బీజేపీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంచార్జ్ హైమారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, డాక్టర్ మర్రి రామిరెడ్డి, మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణాధ్యక్షులు రాజేష్, జిల్లా మాజీ అధ్యక్షురాలు అరుణ తార, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, నాయకులు గంగారెడ్డి బాలకిషన్, బాలరాజ్, ప్యాలల రాములు, నరేష్, గణేష్, శంకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఉత్సవాలు

* ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
* ఎత్తయిన గుట్టపై వెలసిన ఆలయం
* మూడు రోజులపాటు శివరాత్రి జాతర ఉత్సవాలు
* వివిధ మండలాల నుండి భారీగా తరలి రానున్న భక్తులు
* ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్





**రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:** దౌల్తాబాద్ మండల కేంద్రం లోని శంభు లింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందంగా ముస్తాబు చేశారు. మూడు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయంలోని విగ్రహాలను రంగురంగులతో అలంకరించారు. ఎత్తైన గుట్టపై స్వయంభుగా వెలసిన శంభు లింగేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధిగాంచాడు. ప్రతి సంవత్సరం శివరాత్రికి మూడు రోజులపాటు జాతర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా చేగుంట, గజ్వేల్,సిద్దిపేట, రాయపోల్, తోగుట,మిరుదొడ్డి,రామాయంపేట, హైదరాబాద్ తదితర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. భక్తుల సౌకర్యం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన గణపతి పూజ, గ్రామదేవతలకు పూజలు, ఆరాధన, ఉమామహేశ్వరి స్వామి కళ్యాణం, ఒడిబియ్యం సేకరించుట, మంగళ వాయిద్యాలతో స్వామివారి ఎదుర్కోలు, ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి శంభు దేవుని గుట్ట వరకు హోమగుంట ప్రతిష్ట.అగ్నిగుండాలు తొక్కుట తోసుకుంటూ. బలిహారం, ఊరేగింపు, జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ తెలిపారు.

అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్ శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశాం భక్తుల తాకిడి ఈసారి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో అందుకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు కల్పించామని ఆది వేణుగోపాల్ అన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు



**జగదేవపూర్: ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి)** ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని తిగుల్, జగదేవపూర్, మనిగడప, చాట్లపల్లి, దౌలా పూర్, పీర్లపల్లి గ్రామాల్లో శివాలయాలు, మల్లన్న దేవాలయాలు జాతర ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. బుధవారం అమ్మవారి కల్యాణోత్సవం, గురువారం ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే జగదేవపూర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. మంగళవారం జెండా ఆవిష్కరణ, సాయంత్రం గంగ తెప్ప, బుధవారం స్వామివారి కల్యాణోత్సవం, ఒగ్గు కథ గురువారం అగ్నిగుండాలు, ఎడ్లబండ్ల ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమాలు చేపడతారు. మహాశివరాత్రికి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలకు రంగులు వేసి జాతర ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయాల నిర్వహకులు తెలిపారు.

## భద్రాచల దేవస్థాన 250కిలోల వడ్లకు పూజలు

* ౨ లక్షల మంది భక్తులకు ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాము
* సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు
* కోటి జన్మల పుణ్యమే ఈ గోటి తలంబ్రాలు కార్యక్రమం



**రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:** భద్రాచలం దేవస్థానం నుండి వచ్చిన 250కిలోల గోటి తలంబ్రాలు వడ్లకు సోమవారం అద్దాల మందిరం వద్ద శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భక్తులకు అందించడానికి వడ్ల ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ గత సంవత్సరం లక్ష మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సంవత్సరం 2లక్షల మంది భక్తులను గోటి తలంబ్రాల్లో పాల్గొంటారని వారందరి గ్రామ, గ్రామాన ఒడ్ల ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు. భద్రాచలం సీతారాముల కళ్యాణానికి తెలంగాణ రాష్ట్రం నుండి రామకోటి సంస్థ 250కిలోల గోటి తలంబ్రాలు అందిస్తామని తెలిపారు. ముచ్చటగా మూడోసారి అందించడం ఆనందంగా ఉందన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**మర్కూక్ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి )** మార్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో సొక్కుల సుగుణమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యం ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు,. వారికి వైద్యఖర్చుల నిమిత్తము ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 22 వేల రూపాయల చెక్కు మంజూరు అయింది. సోమవారం మార్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి(అడ్వకేట్) బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో నాయకులు చాడ బాల్ రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మహాశివ రాత్రికి ప్రత్యేక బస్సులు

* డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్



**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )** మహాశివరాత్రి సందర్భంగా ఆర్టీసీ జహీరాబాద్ డిపో నుండి ప్రసిద్ధ శైవ క్షేత్రమైన ఝరా సంఘం ,ఏడుపాయల వన దుర్గ మాత దేవాలయంకు ఈ నెల 25. 02.25 నుండి 28.02.25 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు జహీరాబాద్ డిపో మేనేజర్ పిఎస్ జాకీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ బస్ స్టేషన్ నుండి ఝరా సంఘం టెంపుల్కు ఉదయం 06:00 గం.ల నుండి ప్రతీ 15 ని.లకు ఒక బస్సు, ఏడు పాయల వన దుర్గభవాని మాత టెంపులు ప్రతీ 30. ని.లకు ఒక బస్సు చొప్పున మొత్తం 20 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులు ప్రత్యేక చార్జితో నడపబడుతాయని అట్టి ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ సౌకర్యం కలదని తెలిపారు. అదే విధంగా శ్రీశైలంకు ప్రతీ రోజూ ఉదయం 7:50 ని.లకు డీలక్స్ బస్సు నడపబడు తున్నదని, ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని బస్సులు అందుబాటులో ఉంచడమైనదని, కావున భక్తులు అంద రూ సురక్షితంగా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని, ఉపయోగించు కోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

## శివ పార్వతి కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలిరావాలి



చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీ రామ్ చరణ్ శర్మ గురూజీ

**రాయపోల్ ,దౌల్తాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:** శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మహా దేవుడి ఆశీస్సులు తీసుకోవాలని చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ్ చరణ్ శర్మ గురూజీ అన్నారు. సోమవారం దొమ్మాట, గాజులపల్లి సమీప కైలాసపురంలో నూతనంగా నిర్మిస్తున్న దక్షిణ కాశీ కైలాసేశ్వర ఆలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 న శివరాత్రి పండుగ పర్వదినాన పురస్కరించుకుని ఆలయంలో పార్వతుల కళ్యాణానికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. ఆలయంలో స్వామికి అభిషేకం, కుంకుమార్చన మహాదేవుడికి, అభిషేకం వంటి పూజలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సకల వసులతో వసతులతో సర్వంగ సుందరంగా ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేశారన్నారు. కార్యక్రమంలో దొమ్మాట, గాజులపల్లి మాజీ సర్పంచ్ లు కొమర పూజిత వెంకటరెడ్డి, అప్పవారి శ్రీనివాస్, కమిటీ సభ్యులు కుమ్మరి కనకయ్య, షబ్బీర్, సలీం, విష్ణు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దిశ చాలా కీలకం

* సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు
* అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు
* సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి
* ప్రొబిషనరీ ఎస్ఐ సౌజన్య



**హుస్నాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థి దిశ చాలా కీలకం... సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారని ప్రొబిషనరీ ఎస్ఐ సౌజన్య అన్నారు. సోమవారం పట్టణంలోని నవభారత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. తెలిసి తెలియని వయసులో ప్రేమ, పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలన్నారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్, హెడ్మాస్టర్ కు తెలియపరచాలని లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఎంఈఓ సత్యనారాయణరెడ్డి



**రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:** విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్మండలం లోనిరాంసాగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీఈవోగా సాయి తేజ్ ,ఎంఈఓగా ధనుష్, ప్రధానోపాధ్యాయురాలుగా నికిత విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు విధులు నిర్వహించారు.మిగత ఐదవ తరగతి విద్యార్థులు వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు సుధాకర్ శ్రీకాంత్ రెడ్డి లావణ్య సిఆర్పి స్వామి గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాభై వసంతాల కళాశాల

- నేడు వార్షికోత్సవం ఉత్సవాలు
- ఎంతోమంది భవిష్యత్తు కు బాటలు



**జగదేవపూర్: ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి)**1970లో జగదేవపూర్ లో ప్రభుత్వ కళాశాల ప్రారంబించారు. కళాశాల ఏర్పాటు చేసి నేటికి యాభై వసంతాలు పూర్తి చేసుకుని వార్షికోత్సవానికి వేదికగా మారింది. జగదేవపూర్ స్వర్గీయ నరసింహారామయ్య పంతులు కృషితో కళాశాల ప్రారంభించబడింది. ఎంతో మందిని విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కళాశాలకు దక్కింది. అనుభవజ్ఞమైన కళాశాల రాజకీయ నాయకుల నుండి ఆధ్యాత్మికవేత్తల వరకు, డాక్టర్లు లాయర్లు ఇంజనీర్లు ఎంతోమంది జగదేవపూర్ కళాశాల తీర్చి దిద్దింది. పూర్వ విద్యార్థులు మా కళాశాల అని చెప్పుకోవడానికి కళాశాల కార్పాస్ పండు కోసం ప్రముఖ నటుడు నాగభూషణంతో రక్త కన్నీరు నాటకం ఆడించి ఆ నిధులతో కళాశాల కార్పాస్ ఫండు కట్టారు. ఆనాటి సర్పంచ్ పంతులు అదే విధంగా పీర్లపల్లి వాస్తవ్యులు యాదగిరి రెడ్డి సాయంతో పంతులు కళాశాలకు 42 ఎకరాలు భూదానం చేశారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది మేధావులు ఉన్నత స్థాయిలో నేడు కొలువుదీరారు. ప్రస్తుతం కళాశాల లో ఫుల్ టైం స్టాప్ అందరితోపాటు మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన ప్రిన్సిపాల్ తో అద్భుతంగా ముందుకు సాగుతుంది.ప్రస్తుత తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ఇట్టిరెడ్డి వెంకట నరసింహారెడ్డి జగదేవపూర్ కళాశాల పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. పేద బడుగు బలహీన విద్యార్థులు ఎంతోమంది ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యను అభ్యసిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్గొండ ఇటు ఉమ్మడి మెదక్ మూడు జిల్లాల్లో ఉండే విద్యార్థులు ఎంతోమంది ఈ కళాశాలలో విద్యను అభ్యసించి మంచి స్థాయికి వెళ్లారు. ప్రస్తుతం కార్పొరేట్ లకు దీటుగా తరగతులు స్టడీ అవర్స్, స్పోర్ట్స్, అండ్ గేమ్స్ మంచి సేవలందిస్తుంది. ఈ కళాశాల కళాశాలలో ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక కేర్ సిస్టం గా నియమిస్తూ ప్రిన్సిపాల్ రాజన్న ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

**నేడు యాభై వసంతాల వార్షికోత్సవం**

జగదేవపూర్ ప్రభుత్వ కళాశాల యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కళాశాలలో వార్షికోత్సవం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజన్న తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే సీనియర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలకు పేరు ప్రతిష్టలు జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )అష్టతీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు శిక్షణ కలెక్టర్ మనోజ్, డిఎల్పిఒ, అమృత, ఎమ్మార్వో తిరుమల రావు, ఎంపీడీవో సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు 100 మంది పారిశుద్ధ్య కార్మికులను, మూడు మండలాలకు చెందిన 40 మంది పంచాయతీ కార్యదర్శులను మూడు టీములుగా ఏర్పాటుచేసి పర్యవేక్షించ నున్నారు. భక్తులకు క్యూలైన్లు మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భక్తుల ఆరోగ్య సమస్యల కోసం స్థానిక వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉత్సవాలలో అధికారులు నిర్లక్ష్యం చేయ వద్దన్నారు. ఇదిలా ఉంటే ఝరాసంగం ఎస్సై నరేష్, కేతకీ ఆలయ కార్య నిర్వహణ అధికారి శివరుద్రపతో కలిసి ఆలయ పరిసరాలను, క్యూలైన్ లను పరిశీలించి దుకాణాదారులకు పలు సూచనలు చేశారు.

## ప్రయాగ్రాజ్ అయోధ్యను దర్శించుకున్న హాలియా దాసరి మిత్ర బృంధం



**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణానికి చెందిన జహీరాబాద్ కాంగ్రెస్ ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ దాసరి మ్యాకల్లీ రాములు వారి మిత్ర బృందం కలిసిన హాలియా దాసరితో కలిసి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళను సందర్శించి పుణ్యస్నానాల ఆచరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 12 పూర్ణ కుంభ మేళాలు పూర్తి అయిన తర్వాత అంటే 144 సంవత్సరాలకు ఒకసారి అలహాబాద్ లో మహా కుంభ మేళా జరుగు తుందన్నారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందాని దీన్ని ఆది శంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభ మైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు. కొందరు పండితులు దీన్ని గుప్తుల కాలం నుంచి ప్రారంభించినట్లు చెబుతారు. హిం దూ పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు కలిసి సాగర మథనం చేశారు. ఈ సమయంలో అనేక రత్నాలు, అప్స రసలు, జంతువులు, విషయం, అమృతం వంటివి బ యటి కొచ్చాయి. అయితే అమృతం విషయంలో దేవతలు, రాక్షసుల మధ్య వివాదం తలెత్తింది. ఈ సమయంలో కొన్ని అమృతపు చుక్కలు భూమిపై పడ్డాయి.ఇవి ఎక్కడపడితే అక్కడ కుంభం నిర్వహించారు. ప్రయాగ, నాసిక్, హరిద్వార్, ఉజ్జయినిలో అమృతపు చుక్కలు పడ్డాయని పురాణాల్లో ఉన్నాయన్నారు. కోట్లాది సత్పురుషుల మధ్య స్నానం ఆచరించడం తన జీవితం ధన్యమైందని అన్నారు. అంతే కాకుండా వారణాసి అయోధ్య ఉజ్జయిని మహంకాళేశ్వరం ఓంకారేశ్వర్ ను వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

తెలంగాణ టీపీసీ మెంబర్ దాసరి, డి వెంకటేష్, చిట్టెపు బాలరాజ్, నర్సింలు , వెంకటప్ప తాండూర్, బాబు, లోకేష్, బి రవి, మేక ల కృష్ణ, ఏ బన్ను, సందర్శించి దర్శించుకున్నారు.

## నారాయణ పాఠశాలలో చూపర్లను ఆకట్టుకున్న విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన

- విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకే విజ్ఞాన ప్రదర్శన
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసించిన డీజీఎం గోపాల్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్క విద్యార్థిలో ఒక్కొక్క ప్రతిభ ఉంటుందని వారి ప్రతిభను వెలికి తీసేందుకే విజ్ఞాన ప్రదర్శన నిర్వహించామని డీజీఎం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి అడ్డగుట్ట లోగల నారాయణ బ్రాంచ్ స్కూల్ లో సోమవారం జరిగిన విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. ఈ విజ్ఞాన ప్రదర్శనకు బిజిఎం వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మా విద్యా సంస్థ ఆధ్వర్యంలో గొప్ప శాస్త్ర ఆసక్తిని పెంపొందించేందుకు, విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా సైన్స్ ఫెయిర్ ( విజ్ఞాన ప్రదర్శన) నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ స్వీయ పరిశోధనల ద్వారా రూపొందించిన ప్రయోగాల నమూనాలు, నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారని అన్నారు. నూతన శక్తి వనరులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనలు వంటి విభాగాలలో వినూత్నమైన ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. ఏజీఎం వేణుగోపాలరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శుభ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10 లక్షల ఎంపీ నిధులతో మొరంగపల్లిలో శివాలయం నుండి రోడ్డు సీసీ పనులు ప్రారంభం

సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులుబిజెపి గ్రామ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్‌కి అభినందనలు



**మోమిన్ పేట్ ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో సోమవారం నాడు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు రోడ్లు వేయడం ద్వారా గ్రామం అభివృద్ధికి బాటలు వేశారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి. గ్రామ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్. బొంతి మల్లేశం. మాచ గొని నాగరాజు. పెద్ద గొల్ల లక్ష్మయ్య మాచగోని శంకర్ తదితరుల పాల్గొన్నారు.

## ప్రతిక్షణం ప్రజా సేవ కోసం పాటుపడుతా

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ప్రతిక్షణం ప్రజా సేవ,ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతా అన్నారు..నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు,సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వద్దు పర్యావరణ ముద్దు

- కుంభమేళా ప్రయోగరాజ్ త్రివేణి సంగమం నుండి పవిత్రమైన జలాల ను 50 మిల్లీమీటర్ల చొప్పున బాటలు తయారుచేసి 1500 మంది భక్తులకు జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం విద్యార్థులకు భక్తులకు పంపిణీ చేశారు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి :** కుంభమేళా ప్రయోగరాజ్ త్రివేణి సంగమం నుండి పవిత్రమైన జ లాల ను 50 మిల్లీమీటర్ల చొప్పున బాటలు తయారుచేసి 1500 మంది భక్తులకు జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం విద్యార్థులకు భక్తులకు అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని చూసినటువంటి ప్రజలు రవీందర్ పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్తను కొనియాడం ప్రజలు అర్పించడం చాలా సంతోషం వ్య క్త చేసినారు

## చేవెళ్ల మున్సిపాలిటీలో కందవాడ పల్గుట్ట గ్రామాలు చేర్చొద్దు

- కందవాడ పలుగుట్ట గ్రామస్తులు
- మున్సిపల్‌లో కలపొద్దని కలెక్టర్‌కు వినతిపత్రం





**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్‌లో కండవాడ పలుగుట్ట గ్రామ పంచాయతీలను కలప వద్దని గ్రామపంచాయతీలుగా కొన సాగించాలని ఆయా గ్రామ స్తులు అన్నారు. కందవాడ పల్గుట్ట గ్రామస్తులు 3100 మంది యొక్క అభిప్రాయం మేరకు సంతకలతో కూడినటువంటి వినతి పత్రాన్ని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి వినతి పత్రం అందజేశారు. అలాగే పంచాయతీ రాజ్ కమిషనర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ చేవెళ్ల మున్సిపాలిటీలో కలపడం వల్ల గ్రామస్తులు ఉపాధి హామీ పథకాన్ని కోల్పోతారని విన్నవించుకున్నారు. అలాగే మా గ్రామాలు వ్యవసాయ ఆధారిత గ్రామాలు అని తెలిపారు. కావున మా గ్రామాలను చేవెళ్ల మున్సిపాలిటీలో కలుపొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ కావాలి రవీందర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, నడిపెల్లి నరసింహులు (మాజీ సర్పంచ్), మల్ గారి బుచ్చిరెడ్డి, దేవులపల్లి జంగారెడ్డి, దేవులపల్లి పాండురంగారెడ్డి, మల్గారి మల్ రెడ్డి, గూడెపు చిల్మల్ రెడ్డి, నారగూడెం మల్లికార్జున్, నడిపెల్లి శ్రీశైలం, మల్ గారి శివకుమార్ రెడ్డి, మల్గారి సుధాకర్ రెడ్డి, పులగుర్ల మధుసూదన్ రెడ్డి, దేవులపల్లి మధుసూదన్ రెడ్డి కందవాడా గ్రామస్తులు, కుర్వ మల్లేష్, అరుణ్ కుమార్, సత్తయ్య గౌడ్, కమ్మరి కుమార్, దేవదాస్, నర్సింలు, శేరి సాయి కిరణ్ రెడ్డి, మొదంపల్లి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**కులకచర్ల మండల ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24 :** మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బడికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో ముఖ్యాంశాల గురించి వివరించడం జరిగింది" 1) క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించడం

2) బాల్యవివాహాలు రూపుమాపే విధంగా ప్రతి ఒక్కరి బాధ్యత

3) ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

4) ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ప్రతి అవకాశాలు కల్పించే విధంగా ఉన్నాయి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విధిని పరిశీస్తే బాగుంటుందని ప్రధానోపాధ్యాయులు తెలియపరుస్తూ ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్స్ కు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రుల యొక్క బాధ్యత ఎవరైనా విద్యార్థినీలు స్కూలు బడి మన్నివేసిన వాళ్ళు కచ్చితంగా విద్యను అభ్యసించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుల శ్రీనివాస గ్రామ కార్యదర్శి భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ పిల్లల తల్లిదండ్రులు మద్యానికి దూరంగా ఉండి పిల్లలను బావిభారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రోత్సహించాలని వివరించడం జరిగింది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి వెంకటయ్య ఎండాకాలంలో తీవ్రమైన ఎండలు ఉన్నాయి కాబట్టి నీళ్లు ఆరు లీటర్ల పైన తాగి వడదెబ్బకు దూరంగా ఉండి పని సమయాలు తప్ప ఎక్కువగా బయట తిరగరాదు అని తెలియపరుస్తూ ఆరోగ్య చిట్కాలు తెలియపరిచారు కాంగ్రెస్ సీనియర్ టిఆర్ఎస్ యూత్ లీడర్ బిచ్చయ్య,ఎస్ఎంసి చైర్మన్ రాజమ్మ, వార్డ్ నెంబర్ వెంకటేష్, అంగన్వాడీ టీచర్ పద్మ ఆశ వర్కర్స్ స్వరూప, సునీత మ్యాజిక్ బస్సు సిబ్బంది సీనియర్ ఏఈ నరసింహులు గౌడ్, ఏ ఈ కృష్ణ, ఏ ఈ వెంకటయ్య, ఎల్ఎస్‌సి నరేష్, ఎల్ఎస్‌సి నర్సింలు, గ్రామంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పరిగి మండల ప్రభుత్వ పాఠశాలలో ఇక ఏఐ విద్యా...

- ప్రాథమిక పాఠశాల గడిసింగాపూర్‌లో ఏఐ తరగతులు
- ప్రారంభించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి






**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఏఐ పాఠ్యాంశాలను సాంకేతికత కూడినటు వంటి విద్యను విద్యార్థులకు బోధించడానికి ఏఐ తరగతులను పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల గడిసింగాపూర్ లో వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ ఎంతో ఉపయోగకరమైన ఏఐ విద్యను అందించడానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నటు వంటి విద్యను విద్యార్థులు బాగా నేర్చుకొని మంచి సాంకేతికత కలిగిన విలువైన పాఠ్యాంశాలను, అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఏఐ తరగతులను బోధించడానికి ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, ఏఎంఓ రామ్ మస్తాన్, మండల విద్యాధికారి గోపాల్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తులకు కొంగుబంగారం జీవన్గి 39వ శ్రీ మాదేవ లింగేశ్వర దేవస్థాన ఉత్సవాలు

- నేటి నుంచి జీవన్గి శ్రీ మహా దేవాలింగేశ్వర జాతర
- కలర్ఫుల్ రంగులతో లైటింగ్స్ తో ముస్తాబైన దేవాలయం
- కోరికలు తీర్చే శ్రీ మహాదేవప్ప
- ఆకర్షనీయమైన కలశం వేలము, కుస్తీ పోటీలు
- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ వారు



**బషీరాబాద్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి :** పరమశివుడు తన భక్తులను అనుగ్రహించడానికి ముక్తి మార్గంలో నడిపించడానికి ఇచ్చినా అవకాశమే మహాశివరాత్రి జీవన్గి కాగ్నా నది ఒడ్డున వెలసిన భక్తులకు కొంగుబంగార మైనటువంటి శ్రీ మహాదేవలింగేశ్వర జాతర ఉత్సవాలు, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి, నీళ్లపల్లి దక్షిణ కాశీగా పేరుగాంచిన ఏకంబి రామలింగేశ్వర దేవాలయంలో, నవాంద్గీ సంగమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినంన సందర్భంగా ఆలయాలు రంగులతో సుందరంగా కలర్ఫుల్ లైటింగ్స్ తో ఆకర్షణీయంగా తయారైనై వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ వాళ్లు అన్ని ఏర్పాట్లు చేశారు, మహాశివరాత్రి పేరు గంచిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి నాలుగు రోజులపాటు మహా వేడుకలు స్థానిక ప్రజలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి వేల మంది భక్తులు తరలి రావడంతో అందుకు ఆలయ కమిటీ తగిన ఏర్పాటు చేయడం జరిగింది.

**జీవన్గిలో జాతర ఉత్సవాల కార్యక్రమాలు :** 25వ తారీకున మంగళవారం రోజు నవగ్రహ పూజ, నవగ్రహ హోమం, మంటప దేవత పూజ, వెండి పల్లకి సేవ 26వ తారీకున బుధవారం రోజు ఏకాదశి రుద్రాభిషేకం, శివ పూరణ కథ కాలక్షేపం, తెల్లవారుజామున 5 గంటలకు శివ భక్తులచే శివచార్యులచే, అగ్నిగుండం మహోత్సవం, 27వ తారీకు గురువారం రోజు మధ్యాహ్నం 3:15 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం తదుపరి స్వామివార్ల రథోత్సవం (తేరు) ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం 28వ శుక్రవారం రోజు అభిషేకలు నిర్వహించినటువంటి కలశం వేలం ఉంటుంది , కుస్తీ పట్ల -ఆట, ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు, మరియు తాండూర్ ఆర్టీసీ డిపో నుండి జీవన్గి జాతరకు నాలుగు రోజులు జరిగే ఉత్సవాల సందర్భంగా ప్రతి గంటకు స్పెషల్ బస్సులు కలవు.

**జీవన్గి జాతర ఉత్సవాల్లో కుస్తీ పోటీలు ప్రత్యేకత :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గిలో మహాశివరాత్రి సందర్భంగా కుస్తీ పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతం వివిధ గ్రామాల నుండి కుస్తీ పైల్వాన్ వస్తూ ఉంటారు, ఈ కుస్తీ పోటీలకు ప్రత్యేకత ఉంది సుమారుగా 200 మందిపైగా కుస్తీ వీరులు పాల్గొంటారు. ఫైనల్ గెల్పొందిన వారికి ఆలయ కమిటీ వారు తగిన పారితోషకం బహుమతి ప్రధానం చేస్తారు.

## అంతర్జాతీయ మహిళా సదస్సుకు హైదరాబాద్ ఆతిథ్యం

- ఇది ప్రగతిశీల మహిళా నాయకుల సాధికారత వేదిక
- ఈ సదస్సు ఈనెల 28, మార్చి 1వ తేదీలలో..
- భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార పథకం సహకారం
- జీడీపీలో 13.5 నుంచి 15 శాతం వరకు మహిళా వ్యాపారుల వాటా



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఈ), బీ2బీ ఎక్స్‌పో 2025 ఫిబ్రవరి 28, మార్చి 1వ తేదీలలో గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ జాతీయ అధ్యక్షురాలు లలితా ఆలూరి తెలిపారు.ఈ సదస్సు వివరాలు తెలిపేందుకు హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్స్ లో ఉన్న ది ప్లాజా హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ హాజరు కానున్నారని చెప్పారు. ఇది ఒక విశిష్టమైన కార్యక్రమం అన్నారు.ఇది మహిళా పారిశ్రామికవేత్తలకు నెట్‌వర్కింగ్, సహకారానికి ఒక వేదికను అందిస్తుందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు పరిశ్రమ నిపుణులు,విధాన నిర్ణయాధికారులు, అంతర్జాతీయ వాణిజ్య ప్రతినిధులు,మహిళా వ్యాపారవేత్తలు హాజరు కానున్నారని తెలిపారు.ఈ సదస్సు ప్రధానంగా వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం, స్థిరమైన వ్యాపార వృద్ధికి దోహదపడటాన్ని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార పథకం ద్వారా నిధులు లభించాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా పారిశ్రామికవేత్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు నేతృత్వంలోని సంస్థలు ఎంఎస్ఎంఈ రంగంలో 20 శాతం వాటాను కలిగి ఉన్నారన్నారు. దేశవ్యాప్తంగా 23 శాతం మందికి పైగా ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారని చెప్పారు. దేశ జీడీపీలో 13.5 నుంచి 15 శాతం వరకు వాటాను కలిగి ఉన్నారన్నారు. ఈ ఈవెంట్ థీమ్ 'ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్' అన్నారు. అత్యాధునిక వ్యాపార విధానాలు అవలంబించడం, పర్యావరణహిత కార్యక్రమాలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మెరుగుపరచడం తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార ప్రపంచంలో మహిళా పారిశ్రామికవేత్తల ఎదుగుదల, విజయానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ఈ సదస్సులో పాల్గొనేవారు ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్‌పై విలువైన సమాచారం పొందడంతో పాటు వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రాక్టికల్ బిజినెస్ వ్యూహాలు తెలుసుకునేందుకు కీలక ప్రసంగాలు, ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలు, హ్యాండ్-ఆన్ వర్క్‌షాప్‌లు కలవన్నారు. ఈ సదస్సు లక్ష్యం మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను ప్రదర్శించేందుకు, భాగస్వామ్యాలను కలుపుకోవడానికి, వివిధ రంగాల నిపుణుల నుంచి విలువైన సూచనలు పొందడానికి, స్థిరమైన వృద్ధిని కలిగించే దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నెలకొల్పడానికి వేదికను అందించడం అన్నారు.గ్లోబల్ మార్కెట్లో విజయం సాధించేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెండు ప్రధాన ట్రాక్‌లు కలవన్నారు. కాన్ఫరెన్స్ ట్రాక్ ద్వారా పరిశ్రమ సంబంధిత విశ్లేషణలు ఉంటాయన్నారు. బీ2బీ ఎక్స్‌పో ట్రాక్ ద్వారా ప్రత్యక్ష వ్యాపార పరస్పర చర్యలు, భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కలదన్నారు.

## మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- చేవెళ్ల మండల ఏపిఎం శోభ రాణి
- మహిళా సంఘాలకు పౌష్టిక ఆహారంపై శిక్షణ కార్యక్రమం



**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని దానితోనే ఆరోగ్యానికి మేలు అని ఏపీఎం శోభారాణి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫుడ్ న్యూట్రిషన్ హెల్త్ వాష్ పైన వివోఏ, వివో, ఆరోగ్య కమిటీ సభ్యులకు మహిళ సంఘాల సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీవో శోభారాణి హాజరై మాట్లాడుతూ... మహిళలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు పప్పు ధాన్యాలు గుడ్లు, పాలు పిండి పదార్థాలు పండ్లు రోజు తినే ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. వెయ్యి రోజుల ప్రణాళిక గర్భవతి అయిన మొదలు రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తలు పాటించాలి. మరుగుదొడ్డికి వెళ్ళినప్పుడు, అన్నం తినే ముందు బయట నుండి ఇంటికి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆరు పద్ధతులలో చేతులు కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు సిసిఓ సాగర్, అకౌంటెంట్ ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మబండ మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బంద లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలోని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువు గొప్పతనం వివరించి, వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏ ఎం ఓ రవీందర్ రాజు, ఏఏపిసి స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు, సీతాలక్ష్మి, సిద్దయ్య, విటల్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్మయి, విజయలక్ష్మి, సుధారాణి, గోవిందు, గొడుగు శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరి యాలో భాష ఖాన్ ఫ్యాబ్రి కేషన్‌లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్‌లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష ఖాన్ దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ విధులకు వెళ్లడం మానేశాడు. మొత్తం రావాల్సిన వేతనం 25,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాష ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్ తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం వేతనం, 25,000/- వేల రూపాయలు ఇప్పించాడు. ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్
- మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి :** జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూ జేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తు న్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జిరోజా రాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం ప్రతినిధి వర్గం మేడ్చల్ జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహ యాదవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్, మల్కాజ్గిరి అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ, కూకట్ పల్లి నాయకులు కట్టెల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి దాదాపు 120 మంది జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎన్నికల భాగంగా జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి).

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా నేను మీతో ఒక న్యాయవాదిగా మీ దగ్గరికి వచ్చాను.2019



ఎమ్మెల్సీ ఎన్నికలలో న్యాయవాదులు అందరు మీ అభ్యర్థిగా భావించి నా గెలుపుకు తొడుపడ్డారు.ఎమ్మెల్సీ గెలుపొందాక కోర్టు భవనంలో పలు మరమ్మతుల కొరకు మీ కోరిక మేరకు నిధులు కేటాయించాను కోర్టు పై అంతస్తు నిర్మాణం నా బాధ్యత సీఎం దృష్టికి తీసుకెళ్లి నూతన బడ్జెట్ లో నిధులు సమకుర్చేలా బాధ్యత తీసుకుంటా.నన్ను మీ అభ్యర్థిగా భావించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారో నాకు అవకాశం కల్పించినట్టు కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి విద్యవేత్త వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## జగిత్యాల జిల్లాలో యూరియా కోసం రైతుల తప్పని తిప్పలు

జగిత్యాల,ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి).

జగిత్యాల పట్టణంలోని బీట్ వెనుకాల తులసినగర్ లోగల ప్రాథమిక వ్యవసాయ సంఘంలో యూరియా కోసం రైతులు,పాస్ బుక్ జిరాక్స్ కాపీలను క్యూ లైన్లో పెట్టిన రైతులు అనంతరం అధికారులు వచ్చి యూరియా బస్తాలను రైతులకు అందజేశారు. అయితే కొందరికి మాత్రమే యూరియా బస్తాలు అందడంతో.. మరికొంతమంది రైతులు వెనుదినుగారు కొందరు రైతులు మాట్లాడుతూ రైతు ఎంత కష్టం చేసిన కానీ తిప్పలు తప్పడం లేదు ఆరుగాలం శ్రమించి రాత్రి పగలు అనకుండా కుటుంబాని వదిలి చెను చలకలో వుండి పంట పండిస్తే



తీరా సమయానికి అమ్ముకుందామని మార్కెట్టుకి వెళ్లితే అక్కడ మూడు పువ్వులు అరుకాయలుగా ఉంది మా పరిస్థితి అని వాపోయారు గిట్టు బాటు ధర వస్తుంది అని మార్కెట్ లో అమ్మితే దళారుల చేతులలో మోసపోవాలిసి వస్తుంది అని వాపోయారు పంటకు మందులు వేద్దాం అని అనుకుంటే యూరియా కొరత ఏర్పడి మాకు యూరియా లభించక పంట నష్ట పోయే పరిస్థితి ఏర్పిడింది అని రైతులు తెలిపారు తీరా పంట వచ్చే సమయానికి కన్నీళ్లే మిగిలేట్టు ఉంది అని రైతులు కన్నీటి పర్వం అయ్యారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ప్రచార భాగంలో వాకర్స్ సభ్యులను కలిసి ఓటు అభ్యర్థించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి).

జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు కోదండ రామాలయం వద్ద గ్రౌండ్ లో వాకర్స్ అసోసియేషన్ వారిని కలిసి పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఇంచార్జ్ నాగేశ్వరరావు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి అవకాశం



కల్పించాలని కోరారు.అదే విదంగా 2019 పట్టభద్రుల ఎన్నికలలో ప్రాంతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా నన్ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించారు.నా స్థానంలో కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

## కారు ఢీకొని యువకుడు మృతి

చొప్పదండి, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన ఒడ్నాల రమేష్ (28) అనే యువకుడు ఆదివారం రాత్రి గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో మరణించినట్టు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. పట్టణంలోని ఉడిపి హోటల్లో పని ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి ఉడిపి హోటల్ ముందు నిల్చోని ఉండగా కారు ఢీకొట్టడంతో రమేష్ తలకు రక్తగాయమై అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు మృతుని బాబాయికి ఫోన్ చేసి యాక్సిడెంట్ గురించి తెలిపారు. మృతుని బాబాయ్, పోలీసులుసంఘటన ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చ్యురికి తరలించారు. మృతుని బాబాయి ఇరుకుల్ల శంకరయ్య పిర్యాదు మేరకు గుర్తు తెలియని కారు డ్రైవర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## శివరాత్రి జాతరకు ముస్తాబైన దుబ్బ రాజన్న ఆలయం

- 25 ఫిబ్రవరి మంగళవారం రోజున స్వామి వారి కళ్యాణం
- 26 బుధవారం రోజున మహాశివరాత్రి వేడుకలు వేడుకలు
- 28 గురువారం రోజున స్వామివారి రథోత్సవం
- కలెక్టర్ ఆదేశాల తో భక్తులకు సరిపడే ఏర్పాట్లు

జగిత్యాల,ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి).

జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దుబ్బ రాజేశ్వర ఆలయం మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా వేడుకలకు ముస్తాబ్ అయ్యింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో విద్యుత్ దీపాలకు కాంతులలో ఆ రాజన్న ఆలయము వెలుగుతుంది ఈనెల 24వ తేదీ నుండి 28 వరకు 28 వరకు ఐదు రోజుల పాటు మహాశివరాత్రి జాతర మహోత్సవాలు వైభవంగా వైభవంగా జరగనున్నాయి. జాతర ఉత్సవాలకు జిల్లాలోని మరియు ప్రక్క జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అధికారులు ముస్తాబు చేశారు.

జగిత్యాల పట్టణ కేంద్రం నుండి 12 కిలోమీటర్ల రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించాల్సి



ఉంటుంది. జగిత్యాల నుండి ప్రతి 15 నిమిషాలకు ఒకసారి ఆర్టీసీ వారు ఒక బస్సును తెలంగాణ ఆర్టీసీ వారు మహాశివరాత్రి పర్వదినంగా బస్సులను అందుబాటులో ఉంచుతున్నారు.

ఆలయంలో పూజా కార్యక్రమం వివరాలు 25.2.2025 మంగళవారం రోజున రాత్రి 7:30 నిమిషాలకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం తదుపరి రోజు 26.2.2025 బుధవారం రోజున మహాశివరాత్రి జాగరణ రోజు శివరాత్రి పర్వదినమున రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలమున రుద్రాభిషేక నిషి పూజ నిర్వహించబడును.27.2.2025 గురువారం రోజున ప్రారణ మరియు మధ్యాహ్నము 2:30 నిమిషాలకు అన్న పూజా కార్యక్రమం విశేషంగా నిర్వహించబడును.28.2.2025 శుక్రవారం రోజున ఉదయము 10:30 నిమిషాలకు స్వామివారి రథోత్సవము పురవీధుల గుండా ఊరేగింపు చేయబడును. దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం వసతి గృహములు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది అని ఆలయ ఈవో తెలియజేశారు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం ప్రత్యేక క్యూ లైన్లతో పాటు కోనేరు వద్ద శుభ్రమైన సౌకర్యవంతమైన నీటిని ఉండటానికి ఏర్పాట్లు చేశాం.

ప్రత్యేక దర్శనాల కొరకు క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగింది.

స్వామి వారి కళ్యాణం మహాశివరాత్రి రథోత్సవ వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నందున ఏర్పాట్లు పూర్తి చేసాం.


– వద్లూరి అనూష,ఈవో

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

- ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.
- పీఓలు, ఏపీఓ, ల శిక్షణ
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌లి

జగిత్యాల బ్యూరో ,ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి).

మెదక్ –నిజామాబాద్ –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి మెదక్ –నిజామాబాద్ –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా,సంయమనంతో వ్యవరిస్తూ





సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా,స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు.పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు.ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు.ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూపరిండెంట్ ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్

- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు
- బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం.
- ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24

ఈ నెల 27న జరిగే మెదక్ –నిజామాబాదు –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటన లో తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో భాగంగా నేటి సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## నేటితరం యువతకు నాటి స్ఫూర్తినింపండి: కెసిఆర్

చొప్పదండి, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి): నేటితరం యువతకు ఆనాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ కెసిఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలపై నిలదీయాలని, ప్రతి సమస్యపై



స్పందించాలని సూచించారు. భవిష్యత్తు తెలంగాణ యువకులదేనని, గెలుపోటములు సహజమని, ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. త్వరలోనే పార్టీకి పునర్ వైభవం వస్తుందని, అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ పిడుగు తిరుపతి, సీనియర్ నాయకులు ఉస్కమల్ల మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్తులను గెలిపించండి

జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి

సుల్తానాబాద్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ లో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి మొదటి ప్రాధాన్యత మద్దతు తెలపాలంటూ బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి , అల్లాపూర్ శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అలాగే అంజిరెడ్డి గత కొన్ని సంవత్సరాల నుండి పేదలకు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, విద్యార్థుల కోసం తన ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులను ఆదుకున్న విషయాలు తెలుపుతూ చిన్నమైల్ అంజిరెడ్డి మల్క కోమురయ్య ఎమ్మెల్సీ పట్ట భద్రుల ఉపాధ్యాయుల మొదటి ప్రాధాన్యత ఇచ్చి బిజెపి పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గొట్టముక్కల సురేష్ రెడ్డి బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, నాగులమల్యాల తిరుపతి, ఏగోలపు సదయ్య



గౌడ్, గుడ్ల వెంకటేష్, గజబింకర్ పవన్, కోట నాగేశ్వర్, ఎల్లంకి రాజన్న, చిట్టవేణి సదయ్య, భూసారపు సంపత్, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, ఏలవేణి తిరుపతి, నూనె మహేష్, బొట్టు శంకర్ గౌడ్, భాగ్యలక్ష్మి, లత, మెండ శంకర్, వేముల శ్రీనివాస్, వల్స సాయికిరణ్, ఈర్ల ప్రశాంత్, పోచంపల్లి ఈశ్వర్, అరవింద్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతమే ముదిగొండకి మనమిచ్చే ఘన నివాళి

### - ఘనంగా కామ్రేడ్ ముదిగొండ వర్ధంతి సభ



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి )** సిపిఎం పార్టీని బలోపేతం చేయడమే అమర జీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి లు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ముదిగొండ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జి.ఎస్. శంకర్రావు, బి బి జి తిలక్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసేవారని ,ప్రజలలో తలలో నాలికల ఉండేవారని అన్నారు. ఆనాడు ప్రజాశక్తి పత్రికను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు మంచి కృషి చేసేవారని అన్నారు. నేడు దేశంలో విలువలు లేని రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రజలపై భారాలు మోపి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని అన్నారు. రోజురోజుకు పేదరికం ,నిరుద్యోగం, అసమానతలు పెరిగి పోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందని అన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అదే అమరజీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు కు మనమిచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి రాఘవయ్య ఎస్ భూపేంద్ర ఎస్ డి ఫిరోజ్ సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, మురళీకృష్ణ, జి రాధా, కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపుదలే లక్ష్యంగా కృత్రిమ మేధ

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**బూర్గంపహాడ్,ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కృత్రిమ మేధ ఆధారిత సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమం ద్వారా పిల్లలలో అభ్యసన సామర్థ్యాల సాధన సులభతరం అవుతుందని, దీని ద్వారా పిల్లలు అభ్యసనంలో చేసే తప్పులను తెలుసుకోవటం, వాటిని సరిదిద్దటం సులభంగా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కృత్రిమ మేధ ఆధారిత అభ్యసన సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమాన్ని సోమవారం బూర్గంపాడు మండలంలోని అంజనాపురం, మోరంపల్లి బంజర్, బూర్గంపాడు, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, గాంధీనగర్ పాఠశాలల్లో, భద్రాచలం మండలంలోని ఎంపీపియస్ తాతాగుడి సెంటర్ పాఠశాలల్లో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలకు ఇంటివద్ద చదువుకునే వాతావరణం కల్పిస్తే పిల్లలు అద్భుత ఫలితాలు సాధిస్తారని, అదేవిధంగా కృత్రిమ మేధ ఆధారిత అభ్యసన సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమం పిల్లలు నేర్చుకోవడంలో ఎంతో సహాయకారిగా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రయోగాత్మకంగా ఆరు పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని, దీనిని క్రమం తప్పకుండా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాడుతూ పిల్లలకు సామర్థ్యాలు పెంపొందించాలని సూచించారు. దీనికై తల్లిదండ్రులు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తూ పిల్లల్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, బూర్గంపాడు మరియు భద్రాచలం మండలాల మండల విద్యాశాఖ అధికారులు యదు సింహరాజు, రమ, బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఖబర్దార్ జగదీష్ రెడ్డి చంద్రబాబును విమర్శించే స్థాయి

## బీఆర్ఎస్ నేతలకి లేదు: టీడీపీ నాయకులు




**సత్తుపల్లి ఫిబ్రవరి24 ప్రజా జ్యోతి.** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్పందిస్తూ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత పదేళ్లుగా తెలంగాణలో అడుగుపెట్టనివ్వలేదని, తెలంగాణ నుంచి తన్ని తరిమేసామని మితిమీరిన అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సరికాదు జగదీష్ రెడ్డి చంద్రబాబునాయుడు అనే వ్యక్తి ప్రపంచ స్థాయి వ్యక్తి, మీలాంటి గల్లీ నాయకులుకు చంద్రబాబును విమర్శించే స్థాయి లేదు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి,తెలుగుదేశం పార్టీ తెలంగాణ నడిబొడ్డున పుట్టిన పార్టీ ఈ రోజు నీ పార్టీ అధినాయకుడు మరియు నీ పార్టీలో ఉన్న 80 శాతం మంది నాయకులు తెలుగుదేశం పార్టీ పెట్టిన రాజకీయ బిక్షతో పైకొచ్చిన వారే,అది గుర్తుంచుకోని మాట్లాడితే బాగుంటుంది అని అన్నారు.తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో గత అసెంబ్లీ ఎన్నికల్లో మీకు తెలిసింది అయినా కూడా మీ అహంకారం తగ్గలేదు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు మళ్ళీ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు.ఈరోజుకు కూడా మీకు తెలుగుదేశం పార్టీ జెండాను చూసిన చంద్రబాబు నాయుడు పేరు విన్న మీకు హడలు పుడుతుంది. మొన్న మీరు చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్రూ వెంకట రామారావు,వినుకొండ.రమేష్, తిమ్మిడి. రాంబాబు, మల్లూరు. మోహన్, రాచర్ల.చందు, ఉండవల్లి.శ్రీకాంత్, శంకర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రముఖు నాయకులకు అపూర్వ స్వాగతం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి సోమవారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులకు దంతాలపల్లి, పెద్ద నాగారం,చిల్లంచర్లలో బీఆర్ఎస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు.దంతాలపల్లి మండల కేంద్రంలో యూత్ లీడర్ కిశోర్ తదితరుల ఆధ్వార్యాన ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తక్కళ్లపల్లి రవీందర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవితలకు పార్టీ శ్రేణులు, అభిమానులు శ్రేయోభిలాషులు గజమాలతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళు లర్పించారు.ఆ తర్వాత నర్సింహులపేట మండలం పెద్ద నాగారం వద్ద ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కవిత, రవీందర్ రావు, సత్యవతి, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పూలుజల్లుతూ ఘన స్వాగతం చెప్పారు.మరిపెడ మండలం చిల్లంచర్లలో జాగృతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మరిపెల్లి మాధవి నూతన గృహప్రవేశంనకు ఎమ్మెల్సీ కవిత,ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులు హాజరయ్యేందుకు విచ్చేసిన గులాబీ చీరలు ధరించిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలుజల్లి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కొబ్బరికాయలు కొట్టి మాధవి-రవి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,తమ ఆశీస్సులు అందజేశారు.

## వైరాలో కోతుల స్వైర విహారం.. ఆందోళనలో ప్రజలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వైరా మండలం ఖానాపురంలో కోతులు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. ఇటీవల ఓ మహిళపై కోతుల గుంపుగా దాడి చేయగా కిందపడి చెయ్యి విరిగింది. అలాగే కోతులు ఏ క్షణాన తమపై దాడి చేస్తాయోనని అక్కడి ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని జీవిస్తున్నారు. పంట పొలాలను ధ్వంసం చేయడమే కాకుండా ఇళ్లల్లోకి చొరబడి సామగ్రి ఆగం చేస్తున్నాయని, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సత్తుపల్లి నుండి నీలాద్రికి 25 ప్రత్యేక బస్సులు

### - డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మీ



**సత్తుపల్లి ఫిబ్రవరి24 ప్రజా జ్యోతి.** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సత్తుపల్లి నుండి నీలాద్రి కి 25 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు మహాశివరాత్రి రోజు అయిన ఈనెల 26న తెల్లవారుజామున 3:00 నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి నీలాద్రి కి పెద్దలకు చార్జి 50 రూపాయలు,పిల్లలకు చార్జి 30 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. భక్తుల రద్దీని బట్టి అవసరమైతే మరిన్ని బస్సులు నడిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆమె వివరించారు. సత్తుపల్లి నుండి కిష్టారం, లంకపల్లి, రామచంద్రపురం మీదుగా నీలాద్రి చేరుకుంటుందని అన్నారు. తిరుగు ప్రయాణం రామచంద్రాపురం, ఏరుగట్ల మీదుగా మండాలపాడు ద్వారా సత్తుపల్లి బస్సు చేరుకుంటుందని,భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం నీలాద్రికి అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆమె ఈ సందర్భంగా కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి
### - కలెక్టరేట్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను అందించాలి
### - ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను మంగళవారం సాయంత్రం లోగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెంన షేక్ అసీఫ్, తన కుమారుడు షేక్ సూరజ్ ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో చేర్పించి అనారోగ్య కారణంగా ఒక రోజులోనే ఇంటికి తిరిగి తీసుకొని వచ్చామని, కళాశాల వారు ఒక్క రోజుకు 15,500 ఫీజు కట్ చేసుకున్నారని, తనకు తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మధిర ప్రాంతానికి చెందిన కాటారపు జయరాజు తన కుమార్తె ఇంటర్ చదువుతుందని జనన ధృవీకరణ పత్రం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నానని, తన కుమార్తెకి త్వరగా బర్త్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొర్సా ప్రభాకర్ తాము 1985 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, 2022 లో తమకు మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఆర్వోఎఫ్ఆర్ సర్వే వచ్చిందని, పట్టాదారు పాసు పుస్తకం మాత్రం ఒక ఎకరం 6 గుంటలకు మాత్రమే వచ్చిందని, మిగిలిన రెండు ఎకరాల మూడు గంటల భూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ పెనుబల్లికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై మానవత్వం చాటుకున్న డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఫిబ్రవరి24 ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన ఓ పత్రిక విలేఖరి పాలకుర్తి శ్రీనివాసరావు సత్తుపల్లి నుంచి కిష్టారం వైపు ఆదివారం రాత్రి ఇంటికి వెళుతుండగా,గుర్తు తెలియని వాహనం తన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పడిపోయినాడు. కల్లూరు నుండి సత్తుపల్లి వైపు వస్తున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పక్కన పడిపోయిన వ్యక్తిని చూసి, దీపక్,దిలీప్,నాగరాజు సహకారంతో పడిపోయిన వ్యక్తి ని లేపి అక్కడ నుంచి అంబులెన్స్ కి ఫోన్ చేసి అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినారు. ఫస్ట్ ఎయిడ్ ఆయనే చేసి ప్రభుత్వ వైద్యుడికి సమాచారం అందించారు. పరిస్థితి విషమించటంతో ఖమ్మం తరలించారు. అతను నిరుపేద వ్యక్తి కావడంతో వైద్య సహాయానికి ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఎవరైనా మానవత్వంతో సహాయం చేయాలనుకుంటే 9618171449 కు ఫోన్ పే ద్వారా సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులకు కోరారు.

## ఫ్యాన్సీ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి ఫిబ్రవరి24 ప్రజా జ్యోతి.** పట్టణంలోని వేంసూర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సిరి ఫ్యాన్సీ,గిఫ్ట్ నూతన షాపును సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారం దినదిన అభివృద్ధికి వృద్ధి చెందాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని యజమానులకు సూచనలు, సలహాలు అందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు,రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పట్టణ యూత్

## ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

**బూర్గంపహాడ్,ఫిబ్రవరి24, (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో గల ఐటీసీ కర్మాగారం గతంలో వుడ్ యార్డ్ గా ఉపయోగించిన స్థలంలో ప్రస్తుతం వుడ్ చిప్స్ ని నిలువ ఉంచడం వలన దుమ్ము ధూళితో... వర్షాకాలం లో విపరీతమైన దుర్వాసనతో వివిధ రకాల వ్యాధులు ప్రబలుతుండడంతో బసప్ప క్యాంప్,గాంధీనగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్న కారణంగా తగిన పరిష్కారాన్ని చూపాలంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా విచ్చేసిన సందర్భంగా కాలనీవాసులంతా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుని ప్రత్యామ్నాయం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిషన్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ భూక్యా కృష్ణ, కాలనీవాసులు, యూత్ తదితరులు పాల్గొన్నారు..

## పకడ్బందీగా పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి - మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణ
### - ఇంటర్ పరీక్షలకు 72, పదవ తరగతి పరీక్షలకు 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
### - ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి - పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
### - పదవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాబోయే ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 72, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 97 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 6వ తారీఖున ఒక సెట్,10వ తారీఖున రెండవ సెట్ ప్రశ్నా పత్రాలు జిల్లాకు వస్తాయని, వీటిని ట్రెజరీ రూమ్ లో భద్రపరిచి, జిల్లాలో 6 రూట్ లలో ప్రశ్నా పత్రాల తరలింపు ఉంటుందని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 6 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో సిట్టింగ్స్ స్క్వాడ్ ఉంటుందని, వీరందరికీ స్పష్టమైన ఆర్డర్స్ అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను రవాణా శాఖ అధికారి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద స్థానిక సంస్థల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ శాఖ ద్వారా జవాబు పత్రాలు సరిగ్గా పంపేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా క్లోస్డ్ కంటెయినర్ లలోనే జరగాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి త్రాగునీటి సరఫరా ఉండే విధంగా సంబంధిత మున్సిపల్ అధికారులు లేదా గ్రామీణ నీటి సరఫరా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.పి.ఓ. ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఆర్టిసి, విద్యుత్, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, పోలీస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత.

### ఎస్ ఐ ఏ ప్రవీణ్ కుమార్

ఎల్కతుర్తి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)
ఎల్కతుర్తి మండలం గత కొన్ని రోజుల క్రితం 13.12.2024 తారీకున సెల్ ఫోన్ పోగొట్టుకున్న కేశవాపూర్ గ్రామానికి చెందిన కాస్పద నాగమణి బాధితురాలి ఒప్పో సెల్ ఫోన్ దాని విలువ 15000/-వేల రూపాయలు ఉంటుందని పిర్యాదు ఇవ్వగా




పోలీసులు తెలిపిన వివరాల మేరకు సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా ఉపయోగించి బాధితురాలి సెల్ ఫోన్ ని ట్రేస్ చేసి సోమవారం రోజున ఎస్సై ప్రవీణ్ కుమార్ పి ఎస్ ఐ. గోవర్ధన్ మరియు కె స్వరూప ఉమెన్ కానిస్టేబుల్ సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ బాధితురాలికి సెల్ ఫోన్ అందజేయడం జరిగింది. నాగమణి మాట్లాడుతూ. పోగొట్టుకున్న సెల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్ తిరిగి అప్పగించినందుకు ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ కు మరియు కానిస్టేబుల్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన కాజీపేట ఏసిపి తిరుమల్

భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి
శివరాత్రి పురస్కరించుకొని శివాలయాలను సందర్శించిన కాజీపేట ఏసీపీ తిరుమల్.మహా శివరాత్రి వేడుకల నేపథ్యంలో కాజిపేట ఏసీపీ తిరుమల్ సోమవారం భీమదేవరపల్లి మండలంలోని శివాలయాలు సందర్శించారు. భక్తులకు ఇబ్బందులు



తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం,ముత్తారంలోని పురాతన ఆలయ నిర్వహకులతో మాట్లాడారు. మహా శివరాత్రి రోజు ఆలయంలో జరిగే కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. దేవాలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనను జరగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఏసీపీ వెంట ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, ఆలయ నిర్వాహకులు ఉన్నారు.

## ఎంఎల్సి ఎన్నికల్లో జేఏసీ మద్దతు కాంగ్రెస్కే

భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి
.కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి జేఏసీ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేయడమే కాకుండా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పడం ఒక గొప్ప పరిణామమని అందుకు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న



నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్నట్టు జేఏసీ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులు దేగల సారయ్య ప్రకటించారు. సోమవారం పత్రిక సమావేశం విశ్వశాంతి పాఠశాల ముల్కనూరులో నిర్వహించినారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ మద్దతు కోరడం వల్ల ఈ నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జేఏసీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నాము అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు, ఉపాధ్యాయ ,జూనియర్ లెక్చరర్లు ,గురుకుల పాఠశాలల్లో లెక్చరర్లు ,వైద్య శాఖలో నర్సుల ఉద్యోగాలు అనేకంగా నియామకం చేపట్టడం జరిగింది ,జాబు క్యాలెండర్ ప్రకటించినందున ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జ్ కవ్వ లక్ష్మారెడ్డి, డాక్టర్ యెదులాపురం తిరుపతి,సిపిఐ జిల్లా నాయకులు ఆదరి శ్రీనివాస్, చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, ఉమామహేశ్వర్, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

పాట్నా,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): బీహార్‌లో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాట్నాలోని మసౌర్హిలోని నూరా వంతెనపై ట్రక్కు, టెంపో వాహనాలు రెండు ఢకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మసౌర్హి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఓ) సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆదివారం రాత్రి నూరా బ్రిడ్జిపై జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాము. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో టెంపో, ట్రక్కు రెండు వాహనాలు వంతెనపై నుండి పడిపోయాయి. వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచార మిచ్చారు. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు' అని ఆయన అన్నారు.

# ఎస్ఎల్ బిసి ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారు ప్రాణాలతో బయటకు రావాలి

-రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి

నిడమానూరు,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):
నాగర్ కర్నూలు జిల్లా శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన పై సోమవారం కొనసాగుతున్న సహాయక చర్యలను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పర్యవేక్షించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జేవీ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సహాయక చర్యల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ సంఘటన విచారకరమన్నారు. జరుగుతున్న క్రమంలో దురదృష్టవశాత్తు గత మూడు రోజుల క్రితం దుర్ఘటన చోటు చేసుకుందని విచారం వ్యక్తం చేస్తూ.. ఇలాంటి సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా గతంలో ఎక్కడ జరిగినా వాటిని ఏ విధంగా హ్యాండిల్ చేశారు, రిస్క్ ఆపరేషన్కు తీసుకున్న జాగ్రత్తలు, సహాయక చర్యలను ఎలా కొనసాగించాలని దాని పై అమెరికాలో ఉన్న ఆఫీస్ కంప్లీట్ తో కూడా చర్చలు జరుపుతున్నామని అన్నారు. గతంలో అనేక సంఘటనలు జరిగినప్పుడు వారం పది రోజుల పాటు కూడా సజీవంగా ఉన్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. అదే క్రమంలో ఎస్ఎల్బీసీ సొరంగంలో ఇరుక్కుపోయిన ఎనిమిది మందిని







గత మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులను, ఉన్నతాధికారులను నిత్యం ఫోన్ ద్వారా వివరాలు సేకరిస్తూ పలు సూచనలు, సలహాలు అందిస్తూ సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశిస్తున్నార న్నారు. అధికార యంత్రాంగం, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ ఇతర బృందాలు చేపడుతున్న చర్యలు సాగుతున్నప్పటికీ సొరంగంలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బురద మట్టి, నీటి ప్రవాహం పనులు ముందుకు సాగేందుకు ఇబ్బందులు కలిగిస్తు న్నాయన్నారు.

### -కేటిఆర్ సంస్కారహీనమైన మాటలు..

ఎస్ఎల్బీసీ సంఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించలేదని కేటీఆర్ సంస్కారహీనమైన మాటలు పలుకుతున్నాడని మంత్రి ఘాటుగా విమర్శించారు. మీ తండ్రి లాగా ఫామ్ హౌస్ లో పండుకునే నైజం మా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికి లేదని, గడిచిన 15 నెలల నుండి రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్న 24 గంటలు స్పందించే చురుకైన మహా నాయకుడు సీఎం అని గుర్తు చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం విఫలం చెందిందని, కేసీఆర్ సొంత నియోజకవర్గ ప్రజలకు కూడా పట్టించుకో వడం లేదని, కేవలం ఫామ్ హౌస్ కి పరిమితమై, ప్రజా సమస్యల పై మాట్లాడే సోయి లేదని మండిపడ్డారు.

### -ప్రపంచ స్థాయిలో జరిగిన దుర్ఘటనలపై దృష్టి ..

ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగ మార్గం ఎస్ఎల్బీసీ నిర్మాణ పనులు కూడా రక్షించేందుకు ప్రభుత్వం తరపున సర్వశక్తులు వడ్డించి కాపాడేందుకు రెస్క్యూటీమ్స్ నిర్విరామంగా పని చేస్తున్నాయన్నారు.మీడియా కూడా వాస్తవాలను బయటికి తెలిపేలా సంయోగంతో ముందుకు వెళ్లాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమావేశాల్లో ఉన్నప్పటికీ కూడా ఇక్కడి సంఘటనలో నిత్యం ఆరాధిస్తూ.. తగిన సలహాలు ఇస్తున్నారన్నారు. నిత్యం మంత్రులను ఘటనా స్థలానికి వెళ్లి పర్యవేక్షించి సహాయక చర్యలు మరింత వేగం చేసేలా విభిన్న కోణాలలో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేసేలా ప్రభుత్వం తరపున మంచి రోజులు మంత్రులు, ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారన్నారు. మరోసారి పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్ఎల్బీసీ పరిటాల చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట మాజీ మంత్రివర్యులు జానారెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, సాగర్ ఎమ్మెల్యే జై వీయర్ రెడ్డి , తదితరులున్నారు.

# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ
వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు.
అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్దంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు. ఇది కాకుండా.. ఏప్రిల్, మే నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని మీరు కాలేజీ యాజమాన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీ గట్టెక్కడానికే.. మీరు ఇలాంటి చర్యలకు పూనుకోవడం ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం శోభను ఇవ్వదని గుర్తుంచుకోవాలి. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖఫీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.' అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.




## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం..

దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):
హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం మహాగణపతి పూజ రుద్రాభిషేకము శ్రీ లక్ష్మి గణపతి సత నవగ్రహ మహా మృత్యుంజయ హెూమము అనంతరం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం వేద పండితుల మంత్రి భక్తుల జయ జయ నిర్వహించడం జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. మాజీ సర్పంచ్ గోగుల సత్య నారాయణ రెడ్డి , గోగులా రాజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బొల్లు రాజిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి, ఎంపీడీవో గజ్జల విమల ఏపీవో శారద మండల వ్యవసాయ అధికారి రాకేష్ , ఏఈఓ అరుణ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి మండల అధ్యక్షుడు వేల్పుల రాజకుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్వతుల కల్యాణ మహెూత్సవంలో 'పగడాల'

దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):
దామెర మండలం ఊరుగొండ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహెూత్సవంలో బిజెపి పరకాల నియోజకవర్గం





కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ పాల్గొన్నారు. సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. మహాగణపతి పూజ రుద్రాభిషేకము శ్రీ లక్ష్మి గణపతి సత నవగ్రహ మహా మృత్యుంజయ హెూమము అనంతరం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం వేద పండితుల మంత్ర భక్తుల జయ జయ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గండు పరశురాం, బూత్ అధ్యక్షులు రవీందర్, శివ, విగ్నేష్ , గడ్డం కార్తీక్, గడ్డం వేణు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి




మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్‌లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

# మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈనెల 27న తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు మరో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈనెల 25 నుంచి 27 వరకు వైన్ షాప్స్ క్లోజ్ అవుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా మూసివేయనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ సిటీ శివారులు మద్యం షాపులు పూర్తి బంద్ అవనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మద్యం షాపులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో మద్యం షాపులు మూతపడతాయి. యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967